జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 341 విశాఖపట్నం | మంగళవారం 08 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నిర్వాశితులకు న్యాయమైన ప్యాకేజ్ ఇస్తాం

## పోలవరం డ్యాం లో మూడు దశలలో నీళ్లు నింపుతాం



కూనవరం : మూడు దశల్లో పోలవరం డ్యాంలో నీళ్ల నింపుతామని, ఒక్కసారిగా నింపితే డ్యామ్ కూలిపోవచ్చని అన్నారు ఎపి ముఖ్యమంత్రి జగన్. పోలవరం నీళ్ల నింపే విషయంలో సీడబ్ల్యూసీ నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. పోలవరం నిర్మాణంలో, ముంపు బాధితులకు సాయం అందించడంలో తమ ప్రభుత్వం క్రెడిట్ కోసం ఆలోచించదని అన్నారు. ప్రజలకు న్యాయం జరగాలనేదే తమ సంకల్పం అని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కూనవరం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై కూనవరం, వీఆర్‌పురం మండలాల ప్రజలతో మాట్లాడుతూ.. వరద బాధితులకు సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. అధికారులు గ్రామాల్లోనే ఉండి.. వరద బాధితులకు నిత్యవసరాలు అందించారని పేర్కొన్నారు. సహాయక చర్యల కోసం అధికారులకు తగిన సమయం ఇచ్చామని,నష్ట పరిహారం పక్కాగా అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరద బాధితులకు నిత్యవసరాలు అందించామని ఇళ్లు దెబ్బతిని ఉంటే రూ. 10 వేలు ఇవ్వాలని ఆదేశించామని చెప్పారు. ఇళ్లలోకి నీరు వచ్చినన వారికి రూ. 2 వేలు ఆర్థికసాయం చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నదే తమ తాపత్రయం అని అన్నారు. డబ్బులు మిగుల్చుకోవాలనే ఆరాటం మా ప్రభుత్వానికి లేదని అన్నారు. ఎవరికైనా వరద సాయం అందకుంటే ఇక్కడికి వచ్చి తనకు చెప్పాలని కోరారు. పోలవరం ముంపు బాధితుల పునరావాస ప్యాకేజీ పారదర్శకంగా అమలు చేస్తామని అన్నారు. పోలవరం పునరావాస ప్యాకేజీకి ఈ నెలఖారు వరకల్లా కేంద్రం కేబినెట్ ఆమోదం తెలుపుతుందనే సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలవరం పరిహారం కేంద్రం స్వయంగా చెల్లించినా పర్వాలేదని, బాధితులకు రావాల్సిన ప్యాకేజ్‌పై మంచి జరుగుతుందని అన్నారు. ఆర్ అండ్ ఆర్ విషయంలో కేంద్రం నిధులకు తోడు రాష్ట్ర నిధులు అందిస్తామని అన్నారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయంవరమైన ప్యాకేజీ అందుతుంది అని పేర్కొన్నారు జగన్. ముంపు ప్రాతాల్లో లీడార్ సర్వే ద్వారా అందరికీ న్యాయం జరుగుతోందని చెప్పారు.

# ముగిసిన గద్దర్ అంత్యక్రియలు



హైదరాబాద్ : ప్రజా యుద్ధనౌక, విప్లవ వాగ్గేయకారుడు గద్దర్ అంత్యక్రియలు బౌద్ధ మత పద్ధతిలో జరిగాయి. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ముగిశాయి. గద్దర్ ఆఖరి కోరిక మేరకు అల్వాల్‌లోని మహాబోధి స్కూల్ గ్రౌండ్‌లో అంత్యక్రియలు జరిపారు కుటుంబ సభ్యులు. అంతకు ముందు గద్దర్ ఇంటికి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్.. యుద్ధనౌక భౌతికకాయానికి నివాళులు అర్పించారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గద్దర్ అంత్యక్రియలకు అభిమానులు, కవులు, కళకారులు భారీగా తరలివచ్చి నివాళి అర్పిచారు. అయితే స్కూల్‌లోకి ఎక్కువ మంది వెళ్లడానికి అవకాశం రాలేదు. స్థలం సరిపోదని పోలీసులు చెప్పినా వినకుండా రావడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. పోలీసుల తీరుపై గద్దర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విశాఖలో హనీ ట్రాప్...

## సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ అరెస్ట్



విశాఖపట్నం : సీఐఎస్ఎఫ్‌కు చెందిన కానిస్టేబుల్ ఒకరు పాకిస్తాన్ యువతి హనీ ట్రాప్‌లో పడ్డాడు. . ఈ క్రమంలోనే కొంత రహస్య సమాచారం కూడా చేరవేసినట్టుగా సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు.. వివరాలలోకి వెళితే హనీట్రాప్ కు గురైన కపిల్ కుమార్ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ సెక్యూరిటీ విధుల్లో ఉన్నాడు. కపిల్ కుమార్ గతంలో రక్షణ రంగంలో కీలకమైన భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లో విధులు నిర్వహించాడు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ కపిల్ కుమార్‌పై హనీ ట్రాప్ వల విసిరింది. పాక్ కు చెందిన తమీషా అనే మహిళతో కపిల్ కుమార్‌కు సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడినట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కదలికలపై ఉన్నతాధికారులు అనుమానం వచ్చింది. దీంతో అతడిపై నిఘా ఉంచారు.. అధికారిక రహస్యాల చేరవేస్తుండటంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసు స్టేషన్‌లో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసినట్టుగా సమాచారం. ఇక, అతని వద్ద నుంచి మొబైల్స్‌ను సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మరింత లోతుగా విచారిస్తున్నారు..



## ఏపీలో సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ఎన్నికల సంఘం మిగిలిన సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికలకు నోటిఫికేషన్ ను విడుదల చేసింది.. ఈనెల 19న పోలింగ్ ను నిర్వహించటంతో పాటుగా అదే రోజున కౌంటింగ్ నిర్వహించి, లెక్కింపు పూర్తి కాగానే ఫలితాలు కూడ వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్ లోని 1.033 గ్రామ పంచాయ తీల్లోని 66 సర్పంచ్లు, 1,064 వార్డు సభ్యుల సాధారణ ఖాళీలకు ఎన్నికలను నిర్వహించను న్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నిక అయిన ప్రజా ప్రతినిధులు మరణించటం, రాజకీయ కారణాలతో రాజీనామాలు చేయటంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయని, ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 19న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు.

# లోక్ సభలో అడుగుపెట్టిన రాహుల్..

## ట్విట్టర్ బయోలో కీలక మార్పు



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎట్టకేలకు పార్లమెంట్ లో అడుగుపెట్టారు. పరువు నష్టం కేసులో ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోయిన నాలుగు నెలల తర్వాత లోక్ సభకు హాజరయ్యారు. గతంలో మోదీ ఇంటి పేరుపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో గుజరాత్‌లోని సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. రాహుల్ ఎంపీ హోదాను కూడా పునరుద్ధరించింది. కోర్టు తీర్పుతో రాహుల్ పై వేసిన అనర్హతను లోక్ సభ సచివాలయం ఎత్తివేసింది. ఈ మేరకు లోక్ సభ సెక్రటేరియట్ సోమవారం ఉదయం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో రాహుల్ తిరిగి పార్లమెంట్ లో అడుగు పెట్టారు. ఈ ఉదయం పార్లమెంట్ కు వచ్చిన రాహుల్ ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం పార్లమెంట్ భవనంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కూటమి సభ్యులు రాహుల్ కు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, ఎంపీ సభ్యత్వం పునరు ద్ధరణతో రాహుల్ తన ట్విట్టర్ బయోలో మార్పులు చేశారు. ఎంపీగా అనర్హత వేటు పడితన తర్వాత రాహుల్.. ట్విట్టర్ బయోలో తనను తాను డిస్ క్వాలిఫైడ్ ఎంపీగా పేర్కొన్న విషయం తెలిసిందే. ఆ స్థానంలో ఇప్పుడు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా మార్చుకున్నారు. మరోవైపు మోదీ ప్రభుత్వంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ తీర్మానంపై రేపు లోక్ సభలో చర్చ ప్రారంభం కానుంది. దీనిపై పార్లమెంట్ సమావేశాలు చివరి రోజు అంటే ఈనెల 10వ తేదీన మోదీ సమాధానమివ్వనున్నారు. కాగా, అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఒక్కరోజు ముందు రాహుల్ తన ఎంపీ సభ్యత్వం పొంది పార్లమెంట్ లో అడుగుపెట్టడం కీలకపరిణామంగా విపక్ష కూటమి సభ్యులు భావిస్తున్నారు.

# జలాశయాలలో కాసుల ఆట

## నిషేధ సమయంలోనూ ఆగని చేపల వేట ..



అమరావతి, : రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు, భారీ రిజర్వాయర్లలో దొంగలు పడ్డారు. పట్టపగలే మత్స్య సంపదను దోచుకుంటున్నారు. సంబంధిత అధికారుల కళ్లముందే లక్షల విలువచేసే మత్స్య సంపదను దోచుకుని నిజమైన మత్స్యకారుల నోట్లో మట్టి కొడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆయా జిల్లాలకు చెందిన జలవనరుల శాఖ, ఇతర శాఖల అధికారులు అక్రమ చేపల వేట వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం, వారిపై కనీసం కేసులు కూడా నమోదు చేసే దిశగా చర్యలు తీసుకో ?కపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా అన్ని ప్రాంతాల్లో నూ అక్రమ చేపల వేట యథేచ్ఛగా కొనసాగుతుంది. కొన్ని జిల్లాల్లో అయితే అధికారులతో మాఫియా చేతులు కలిపి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తుంది. నిత్యం రాష్ట్రం నుండి 50 నుండి 100 టన్నుల వరకూ అక్రమంగా చేపలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి అమ్ముతు న్నారంటే రాష్ట్రంలో ఏ స్థాయిలో దందా సాగుతుందో ప్రత్యేకించి చెప్పాల్సి అవసరం లేదు.

జూన్, జులై, ఆగస్టు మాసంలో చేప గుడ్డుపెట్టే సమయం. దీంతో అధికారికంగా ఆమూడు నెలలను నిషేధిత సమయంగా ప్రభుత్వం ప్రకటిస్తుంది. అందుకోసం మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ప్రత్యేకంగా ఆర్ధిక భరోసాను కూడా కల్పిస్తారు. ఈనేపథ్యంలో మత్స్యకారులు పై మూడు నెలలు చేపల వేటకు దూరంగా ఉంటారు. అయితే ఇదే అదునుగా భావించి కొంత మంది మాఫియా మత్స్యకార వేషం వేసి వివిధ జలాశయాలు, రిజర్వాయర్ల లో విచ్చలవిడిగా చేపల వేటను చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయాలు నీరుగారడంతోపాటు విలువైన మత్స్య సంపద దోపిడీ కావడంతోపాటు ఉత్పత్తి కూడా తగ్గే ప్రమాదం కనిపిస్తుంది.

**జలాశయాల్లో .. కాసుల ఆట**

రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున మత్స్యకారులకు అండగా నిలుస్తుంది. వారికోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతుంది. ముఖ్యంగా జలాశయాలు, చెరువులు, రిజర్వాయర్లలో నాణ్యమైన చేప పిల్లలను వదిలి మత్స్యకార అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంది. అందుకోసం ప్రతి ఏటా కోట్లాది రూపాయలను వెచ్చిస్తుంది. ఇటీవల రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో చేప పిల్లలను కూడా వదిలింది.

**(మిగతా 5లో..)**

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV

NEWS IS RIGHT

# పెడన నియోజవర్గంలో పోటీ చేసేది ఎవరు?

# నిలిచేది ఎవరు..? గెలిచేది ఎవరు..?

పెడన, ప్రజాపాలన ప్రతినిధి: నియోజవర్గంలో ఎవరు పోటీ చేస్తారో ఎవరు గెలుస్తారు అన్న అనుమానంతో ఆయా పార్టీల అభిమానులు ఉన్నారు. వైసీపీ తరపునుంచి ఉప్పాల రాము, 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం రంగంలో ఉండగా, తెలుగుదేశం పార్టీలో ఏకంగా టికెట్ కోసం ఇద్దరు పోటీ పెడుతున్నారు. కాగిత కృష్ణ ప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్ పోటీ పడుతుండగా టిడిపి తరపున టికెట్ ఎవరికి ఇస్తారా అన్నది తెలియని పరిస్థితిలో ఉండగా, వైసిపి తరపునుంచి రాముకి టికెట్ ఇస్తారన్న మాటలు ప్రజల్లో బాగా నాటుడుగా వినిపిస్తున్నాయి. 2024 పెడన నియోజవర్గ లో ఎన్నికలు హోరాహోరీగా సాగుతాయని నియోజవర్గ ప్రజలు అనుకుంటున్నారు. వైసిపి తరపున ఉప్పల రాము టికెట్ ఇచ్చినట్లయితే నియోజకవర్గం మొత్తం రాముకు అండగా ఉంటుందని, రాము తండ్రి రామప్రసాద్ కూడా సీనియర్ వైసీపీ నాయకుడు కావడంతో ప్రతి ఒక్కరితోనూ దగ్గర సంబంధాలు ఉన్నాయని, ముఖ్యమంత్రి జగన్ కూడా రాముకి టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారని నియోజవర్గం ప్రజలు ఆడుకుంటూ ఉండగా, ఉప్పల రాము ఎవరితోనో శత్రుత్వం పెంచుకోకుండా అందర్నీ కలుపుకుపోయి మనస్తత్వం చెందినవారు అవడంతో, తన వర్గానికి చెందిన వారితో పాటు ఇతర వర్గాలకు చెందిన ప్రజలు కూడా వైసీపీ తరఫున ఉప్పల రాముకి టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపించుకుంటామని, తండ్రి నియోజవర్గానికి చేసిన సేవలు,







తండ్రికి తగ్గ తనయుడు అంటూ ప్రజలందరూ, రాముకే మగ్గు చూపుతున్నారు అని నానుడి లేకపోలేదు తండ్రి స్వర్గస్తులైనప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి స్వయంగా రాంప్రసాద్ పార్థివ దేహాన్ని కి శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చినప్పుడు, ప్రజల ఆదరణ చూసిన జగన్ రాముకే టిక్కెట్ ఇవ్వడానికి మొగ్గు చూపుతున్నారు అని, సానుభూతితో అయినా రాముకి కచ్చితంగా ఓట్లు వేస్తారు అన్న రీతిలో జగన్ ఆలోచించి ఉప్పాల రాముకి టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తే తప్పకుండా పెడన నియోజక వైసీపీ గెలవడం ఖాయం అని అభిమానుల అనుకుంటు న్నారు. టిడిపి లో బూరగడ్డ వేద వ్యాస్ కు కాగిత కృష్ణ ప్రసాద్ కు నియోజకవర్గం మీద పట్టు లేకుండా పోలేదు, నువ్వా నేనా నా రీతిలో పట్టు సాధించే విధంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సామాన్య ప్రజల సమస్యలను, అధికార పార్టీ హయాంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను వారి వారి శైలిలో చెబుతూ, అడుగుతూ ముందుకు పోతున్నారు. కాగిత కృష్ణ ప్రసాద్ తండ్రి ,కాగిత వెంకట్రావు తెలుగు దేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1985లో ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యాడు. ఆయన అప్పటి మల్లేశ్వరం, పెడన నియోజకవర్గాల నుండి 4 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. కాగిత వెంకట్రావు తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా , రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్‌గా, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా పదవీకాలం పూర్తి చేశారు. ఆయన 2004లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసి బంటుమిల్లి జెడ్పిటీసీగా ఎన్నికై, కృష్ణా జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా పని చేసిన వెంకట్రావుకు అనారోగ్యంతో బాధపడుతూ 29 ఏప్రిల్ 2021న గుండెపోటుతో మరణించాడు. తండ్రితో పాటే రాజకీయాల్లో పాల్గొంటూ, తండ్రితో తిరుగుతూ నియోజకవర్గం పై కొత్త పట్టు సాధించారు. ఇప్పటికే నియోజవర్గం మొత్తం పలుమార్లు తిరిగి నియోజకవర్గంలో అధికార పార్టీ హయాంలో ఉన్న సమస్యలు, చేస్తున్న దోపిడీలు ఎత్తిచూపుతు న్నారు. బిసి వర్గానికి చెందిన ఓట్లతోపాటు నియోజవర్గంలో అన్ని వర్గాల వారు తండ్రి చనిపోయారు అన్న సానుభూతితో గెలిచే అవకాశాలు ఉంటాయన్న రీతిలో చంద్రబాబు నమ్మకం గనుక ఏర్పడితే టిక్కెట్ ఇచ్చి ప్రోత్సహించవచ్చు అన్న అంచనాలు వర్గం ఉంది. బూరగడ్డ వేద వ్యాస్ కూడా పెడన నియోజకవర్గం తరపునుంచే నేను పోటీ చేస్తానని, పలు సందర్భాల్లో, చెప్పిన మాట వాస్తవమని వ్యాస్ వర్గలు అంటున్నాయి . ఎవరికి టిక్కెట్ ఇస్తారు అన్నది తెలియని పరిస్థితిలో ఉన్నద. వ్యాస్ కూడా 1985 లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. ఆయన 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మల్లేశ్వరం నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాగిత వెంకట్రావు పై 23801 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. బూరగడ్డ వేదవ్యాస్ 29 డిసెంబర్ 1993 నుండి 10 డిసెంబర్ 1994 వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా పని చేశాడు. బూరగడ్డ వేదవ్యాస్ 2009లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ లో చేరి 6 ఫిబ్రవరి 2011న పీఆర్పీలో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. వేదవ్యాస్ లో 12 ఏప్రిల్ 2014న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయన 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నుండి పెడన నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. వేదవ్యాస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి 22 అక్టోబర్ 2016లో తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఆయన తెలుగు దేశం ప్రభుత్వంలో మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) ఛైర్మన్‌గా పని చేశాడు. వ్యాస్ కి కూడా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉండగా టికెట్లు ఎవరికి ఇస్తారు అన్నది ఇంకా తేలని పరిస్థితి, ఏది ఏమైనా అధినాయకుడు ఈ నాయకులను ఒకే తాటిపై ఉంచగలిగితే పెడన నియోజవర్గంలో తెలుగుదేశం జెండా ఎగటం తధ్యమని తెలుగుదేశం అభిమానులు అనుకుంటున్నారు, వ్యాస్ కి టికెట్ ఇవ్వకపోతే ఏ పార్టీ నుండి పోటీ చేయకుండా ఇండిపెండెంట్ గా నామినేషన్ వేస్తారన్న మాటల్లో కూడా నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే తెలుగుదేశంలో ఓట్లే చీలే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నియోజకవర్గం టిక్కెట్ పై చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకోవలసి ఉంది. అటు వైసీపీలోనూ ఇటు టిడిపిలోనూ ఎవరికి టిక్కెట్ ఇస్తారా అంటూ ప్రజలు ఎదురు చూస్తూ ఉండగా టికెట్ ఎవరిస్తారు అన్నది తెలవాలంటే కొంతకాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది.

## తిరుపతి అంబేడ్కర్ కార్యాలయం లో రిపోర్టర్స్ శిక్షణ కార్యక్రమం..






తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలోని రాయలసీమ ప్రాంత స్టాఫ్ రిపోర్టర్స్, కెమెరామెన్, రిపోర్టర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం తిరుపతిలోని అంబేద్కర్ భవనం లో నిర్వహించారు. ఏపీ మీడియా ఇన్చార్జి జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మీ పరిధిలోని మండలాల, మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలో ఉన్న మండల పరిషత్ అధ్యక్షులను, వార్డు కౌన్సిలర్లను, కార్పోరేటర్లను కలిసి వారి పిరియడ్లో వారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందిన సహకారం ,భవిష్యత్తులో మండల అభివృద్ధికి చేసే కార్యక్రమాల వివరాలను మూడు నిమిషాల నిడివి గల బైట్ మరియు వీడియోలు తీసి చానల్ కి పంపి, సదరు బైట్స్ ప్రసారం అనంతరం లింకుల ద్వారా గ్రూపుల్లో ప్రసారం చేసి ,సదరు అంశాలపై ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు వారి స్పందన కూడా తీసుకొని తిరిగి ఛానల్ కి పంపే విధంగా చేయాలని ,ప్రధానంగా పాలక పక్షం ,ప్రతిపక్షం నాయకులను స్వచ్ఛంద నాయకులను కలిసి బైట్స్ తీసుకొని పంపాలని శిక్షణ కార్యక్రమంలో రిపోర్టర్స్ కు వివరించారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ Dr.P. పరమశివన్ మ్మాట్లాడుతూ మీడియా ద్వారా బహుజనుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా ,వ్యక్తిగతంగా కూడా గౌరవం సంపాదించుకోవచ్చు అని దీనికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసే జర్నలిస్టుల స్థానాన్ని పదిలం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాస్టర్ కి టీవీ లోగోలను గుర్తింపు కార్డులను రిపోర్టర్స్ కు పంపిణీ చేశారు . పై కార్యక్రమంలో పార్స్ ఏపీ విద్యార్థి ఇన్చార్జి K.వెంకట మాట్లాడుతూ బహుజనల సమస్యలపై కృషి చేయుచున్న మాస్టర్ కీ టీ.వి.కి అందరి సహకారం తీసుకోవడంలో ,రిపోర్టర్స్ పాత్ర ముఖ్యమైనదని అన్నారు. రాయలసీమలోని నెల్లూరు, అనంతపురం,కడప, చిత్తూరు,అన్నమయ్య జిల్లాలమాస్టర్ కి టీవీ స్టాఫ్ రిపోర్టర్ ,స్టాప్ కెమెరామెన్ రిపోర్టర్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణస్వీకార సుముహర్తమే ప్రామాణికంగా...

విజయవాడ:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే నాటికి ఉన్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి .ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఇదే విషయాన్ని ఆదివారం పత్రికల వారికి తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి విధించిన గడువు 2014 జూన్ 2వ తేదీని సడలించే ఆలోచనలో వున్న ప్రభుత్వం పునరాలోచన చేసే సందర్భంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 2019 మే 30 వ తేదీని గడువు గా విధించే ఆలోచన చేయాలని ప్రసాద్ అభ్యర్థించారు. దశాబ్దాలుగా రెగ్యులర్ కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియకు ఏ ప్రభుత్వం చేయని సత్కార్యానికి శ్రీకారం చుట్టిన మహోన్నత ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచి వుంటారని ప్రసాద్ కొనియాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోని పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావించి ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తూ నూతన పరిపాలనా విధానానికి శ్రీకారం చుట్టి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ఆ వ్యవస్థలో లక్షా 35 వేల మంది ఉద్యోగులను నియమించి వారిని కేవలం రెండేళ్ళలోనే రెగ్యులర్ చేసి భారతదేశ చరిత్రలోనే సరికొత్త రికార్డును సృష్టించిన గొప్ప నేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్న కేవలం కొన్ని వేల మందిని రెగ్యులర్ చేయడం మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు.

కోవిడ్ సేవల్లో తరించి తనువులు చాలించిన వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు!

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయమైనదని కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. కోవిడ్ కష్ట కాలంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులు తమ ప్రాణాలనే పణంగా పెట్టి ఎందరో ఉద్యోగులు తనువులు చాలించారన్నారు. విధి నిర్వాహణే ప్రధాన ధ్యేయంగా కష్టించి అశువులు బాసిన ఉద్యోగుల శాఖగా వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రత్యేక మినహాయింపు ఇచ్చి అర్హులైన వారిని అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రసాద్ ముఖ్యమంత్రిని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవాన శాంతియుత మౌన దీక్ష చేస్తా!

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ విషయంలో ప్రభుత్వం దయచూపి కటాఫ్ డేట్ మార్పు కోరుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున అహింసా నేత మహాత్ముని విగ్రహం చెంత శాంతియుత మౌన దీక్ష చేస్తానని కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్ వెల్లడించారు. తాము అభిమానించే నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డని,అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం



చేసిన సుముహూర్తమే ప్రామాణికంగా 2019 మే నాటికి పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి ఆదుకోవాలని కోరారు. అర్హులైన వారిని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులర్ చేసి తీరుతానన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహోన్నత నేతగా అందరి గుండెల్లో జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోతారని ప్రసాద్ పేర్కొన్నారు.

## 48వ డివిజన్లో. ఇద్దరు ఆడపిల్లలకు చదువు నిమిత్తం లక్ష రూ.. ఆర్థిక సాయం అందించిన స్థానికులు..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్లో రాయప్పరాజు వీధిలో ఇద్దరు చిన్నారి ఆడపిల్లలకు ఆర్థిక సహాయం.. తల్లి.అడ్డూరి అరుణ కిడ్నీ సమస్య కారణంగా. గత నెలలో. మరణించడం జరిగింది... వారికి ఇద్దరు చిన్న వయసు కుమార్తెలు ఉన్నారు! వారి కుటుంబానికి ఆర్థిక స్వామత లేకపోవడంతో.. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వాళ్ల కుటుంబాన్ని ఆదుకునే విధంగా. ఇద్దరు ఆడపిల్లలకు చదువులు నిమిత్తం మరియు వారి పోషణ నిమిత్తం... శివ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ తరుపున. మరియు. ఆనియన్స్ ఫ్రెండ్స్ సర్కిల్ తరుపున. మరియు ఇతర పెద్దల తరుపున.. ఒక. 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం తండ్రి వారి కుటుంబ సభ్యులు సమక్షంలో అందజేయడం జరిగింది!! ఆడపిల్లల చదువులు విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన మా దృష్టికి తీసుకురావాలి వాళ్ళకి తెలిపారు ఈ కార్యక్రమంలో దాతలు స్థానికులు పాల్గొన్నారు

## చంద్రబాబు దుర్మార్గంగా విధ్వంసకాండ సృష్టించినందుకు. నిరసన.. కొరివి చైతన్య




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ తూర్పు నియోజకవర్గం. రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో రెండు రోజుల కిందట పుంగనూరు నందు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తమ టిడిపి కార్యకర్తలు రెచ్చగొట్టి పోలీసులపై విధ్వంసకాండ సృష్టించి పోలీసువాహనాలను తగలబెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ తెచ్చిన చంద్రబాబు వైఖరికి నిరసనగా విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.లి ఈ సందర్భంలో కొరివి చైతన్య మాట్లాడుతూ ప్రాజెక్టుల పరి శీలన పేరుతో పర్యటిస్తూఅంగళ్ళు,పుంగనూరు ప్రాంతాల లో చంద్రబాబు అల్లర్లు ప్రోత్స హించేలా ప్రసంగాలు చేయడం విచారకరమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి ప్రజలలో వస్తున్న ప్రజాభిమానం,ఆదరణ చూసి ఓర్వలేక ఏమి చేయాలో దిక్కు తోచక ఈర్ష్యా,ద్వేషాలతో తన పార్టీ కార్యకర్తలను రెచ్చ గొడుతూ పోలీసులపై, వైఎస్ఆర్సిపి నాయకులపై దాడులకు పాల్పడేలా వికృత చేష్టలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తన 40 సంవత్సరాల రాజకీయ జీవితమంతాకుట్రలు,కుతంత్రాలు,వెన్నుపోటులు స్వార్థ రాజకీయాలేనని మండిపడ్డారు.ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో తన పార్టీ కార్యకర్తలతో దాడులు చేసే నీచమైన సంస్కృతికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల పేరుతో పర్యటిస్తూ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం చంద్రబాబుకే చెల్లన్నారు.14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసే నయవంచకుడని కేవలం తన స్వార్థ రాజకీయాల కోసం వెంపర్లాడుతున్నారన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శ మని,చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలన చూసి ఓర్వలేని కళ్ళుండి కళ్ళులోని కబోదిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య,..వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.యస్,యు ఐ.నెలిబండ్ల రాజు..,ఐతా కిషోర్,..జిల్లా యువజన విభాగం నాయకులు కోటి, తరుణ్,ధనుష్, రాజ్ కుమార్,సాగర్,ఇస్మైల్,ప్రవీణ్,రంగనాయకులు మరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి. కేంద్రం ప్రభుత్వం. జెడ్. సెక్యూరిటీ భద్రత పెంచినందుకు ధన్యవాదాలు..సోలంకి రాజు జైన్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్రానికి త్వరలో కాబోయే ముఖ్యమంత్రి టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు పై ఇటీవల వరుస దాడుల ఘటన పై కేంద్రం ఆరా . జెడ్. సెక్యూరిటీ కలిగిన నేత పై దాడులు చేస్తున్న కూడా సరైన భద్రత కలిపించని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ కి నివేదిక ఇవ్వాలని కోరిన కేంద్రం .. చంద్రబాబు నాయుడుకి భారీ భద్రత కల్పించనున్న కేంద్రం .. ఎన్. ఎస్.జి కమెండోలు తో భారీ భద్రత కలిపించనున్న కేంద్ర ప్రభుత్వం ... షిఫ్టులు వారిగా భద్రత పెంపు 50 మంది ఎన్ ఎస్ జి.కామెండోలు లను అదనంగా అందించనున్న కేంద్రం. భారతదేశ ప్రధాని తర్వాత దేశంలోనే అత్యధిక మంది కమెండోలుతో చంద్రబాబు నాయుడు కి భద్రత కలిపించనున్న కేంద్రం ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్రం తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు సోలంకి రాజు జైన్..

## ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రంలో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : ప్రాజెక్టుల పరిశీలన పేరుతో రాష్ట్రంలో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు చేస్తున్నాడని, మంత్రి పెద్దిరెడ్డి పేరు చెబితేనే చంద్రబాబు ఉలిక్కి పడే పరిస్థితికిలో వచ్చారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని వ్యగం వాఖ్యానించారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ కుప్పంతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి చంద్రబాబును తరిమికొట్టే వరకు పెద్దిరెడ్డి నిద్రపోరన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ తన హయాంలో ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు ప్రకటించాలన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు 70 ఏళ్లపాటు రాష్టంలో అధికారంలో ఉన్నాయి. కనీసం ఆయన జిల్లాకు చెందిన గాలేరు, నగరి కాలువను తవ్వలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో పర్యటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన తెలుగు గంగానే పూర్తి చేయలేని మొనగాడు చంద్రబాబున్నారు. 20 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన టిడిపి , పోలవరంకు వంద కోట్ల పనులు కూడా ఎందుకు చేయలేదన్నారు. పోలవరానికి జాతీయ హెూదా రావడానికి కారణం వైఎస్సార్, కేంద్రం కట్టాల్సిన పోలవరాన్ని తన పబ్లిసిటీ కోసం చంద్రబాబు చేపట్టారన్నారు. చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంలా వాడుతున్నాడని సాక్షాత్తు ప్రధాని మోడీనే చెప్పారన్నారు. మెయిన్ ప్రాజెక్ట్ అవ్వకుండా కాపర్ డ్యాం కట్టడం వల్లనే పొలవరంకు సమస్యలన్నారు. 40ఏళ్లుగా చేయలేని వాడు, ఇప్పుడు అధికారంలోకి ఏం చేస్తారన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి, అమరావతికి ఏం చేశాడో ప్రజలందరికీ తెలుసాన్నారు. పక్క రాష్ట్రాల్లోని జనాలను పోగేసికువచ్చి పుంగనూరులో చంద్రబాబు సాధించింది ఏముందన్నారు. చంద్రబాబుకు మంగళం పాడి, రాజకీయాలనుండి చరమగీతం పాడేది పెద్దిరెడ్డి మాత్రమేనన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు అఖిల పక్షనాయకుల నివాళ్ళు



గుడివాడ : ప్రజా గాయకుడు గద్దర్ దళితలపై జరిగి అన్యాయలపై తన విప్లవ పాటలతో వేలాది మంది గుండెలో చిరస్థయిగా నిలిచిపోతారాని దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జిఓ హూమ్‌లో దళిత నాయకులు పొంగులేటి, కంచర్ల అధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో కలసి ప్రజాగాయకుడు గద్దర్ చిత్రాపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి గద్దర్‌న్నారు. మాభూమి చిత్రంలో బండెనక బండికట్టి' పాటపాడి నటించిన గద్దర్‌ను మరిచిపోలేరన్నారు. ప్రతేకంగా దళితులపై జరుగుతున్న అన్యాయలపై పోరాటం చేసిన వ్యక్తి అయనన్నారు. అయన మరణం ప్రతేకంగా దళితులకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జివ్వో అసోసియేషన్ గుడివాడ శాఖ కార్యదర్శి గోగుళమూడి రాజేంద్రప్రసాద్, బిఎస్‌పి నాయకలు దారం కరుణకారరావు, మరియ్యబాబు, వామపక్షా నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి, టిడిపి నాయకలు వాసే మురళీ, గోకవరపు సునీల్, గడ్డం ప్రకాషదాసు, వైసిపి నాయకలు వెంపటి సైమన్, జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె), ఇంటూరి గజేంద్ర, నాయకులు మెండు జోజిబాబు, దారం ఉపేంద్ర, పంతగాని సురేష్, ప్రశాంతి, వేమూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం అధ్వర్యంలో ఘనంగా పర్వతనేని శతజంతి వేడుకులు



గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణానికి ఎనలేని కృషిని అందించిన పర్వతనేని జగనమోహనరావు శతజయంతిని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నడిబొడ్డున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు నాటి ముఖ్యమంత్రితో కలిసి పర్వతలేని జగన్మోహన్రావు చేసిన కృషి మరువలేనిదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రాంగణం, షాపింగ్ కాంప్లెక్స్ రెండు ఉండేవిధంగా చక్కటి స్ట్రక్చర్‌తో నిర్మాణం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అటువంటి మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను మరింతగా ముందుకు తీసుకు వెళుతూ స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైకాపా రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు 'ఆత్మీయ పలకరింపు'





తిరుపతి జిల్లా, (ప్రజాపాలన న్యూస్): తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామంలో సోమవారం గడప గడపకు వచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మిని ప్రతి గడపలో ఆత్మీయంగా పలకరించారు. గత నాలుగేళ్ల కాలంలో అక్కడి ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ఇంకా చేయాల్సిన పనులు గురించి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అత్యధిక శాతం మంది ప్రజలు తమకు అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగిందని, అడగకుండానే అన్నీ ఇచ్చే ఎమ్మెల్యే చెవిరెడ్డి దొరకడం వల్ల ఏ సమస్యా లేకుండా బ్రతుకుతున్నట్టు చెప్పారు. తండ్రికి తగ్గ తనయుడుగా చిన్న వయస్సులోనే సాయం చేసే గుణం అందిపుచ్చుకున్న మోహిత్ రెడ్డిని తప్పకుండా ఆదరిస్తామని మాట ఇచ్చారు. చెర్లోపల్లి గ్రామంలో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల ప్రజలు చూపించిన ఆదరణకు చెవిరెడ్డి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధి పనులు పరిశీలన**

కొత్త చెర్లోపల్లి చెంచునగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను చెవిరెడ్డి లక్ష్మీ పరిశీలించారు. గ్రామ పంచాయతీ తరపున కోటి రూపాయలు పైగా ఖర్చు చేసి ప్రారంభించిన ఆ పనులను త్వరగా పూర్తి చేయడానికై రాత్రి పగలు కార్మికులు పనిచేస్తున్నట్లు సర్పంచ్ సుభాషిణి, ఆమె భర్త శుభగిరి నాయుడులు వివరించారు. ఒక వైపు జగనన్న సంక్షేమ పథకాలు.. మరోవైపు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు.. వెరసి చెర్లోపల్లి గ్రామ పంచాయతీ రూపు మార్చేస్తోంది. ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న గ్రామ పంచాయతీ కమర్షియల్ కాంప్లెక్స్, భూ గర్భ డ్రైనేజీ నిర్మాణం వంటి పనులతో అక్కడి సర్పంచ్ బొల్లినేని సుభాషిణి శుభగిరి నాయుడులు పంచాయతీ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు. అంతకు ముందు జూ పార్క్ రోడ్డులోని తులిప్స్ అపార్ట్మెంట్ వారు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయించాలని అక్కడకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మిని కోరడంతో రూ. 40లక్షలతో అక్కడ కూడా పనిపూర్తి చేయనున్నట్లు సర్పంచ్ సుభాషిణి హామీ ఇచ్చారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని సుబ్బరామ నాయుడు ఆరోగ్యం బాగా లేదని తెలుసుకున్న చెవిరెడ్డి లక్ష్మీ ఆయన ఇంటికి వెళ్ళి రూ. 10 వేలు తక్షణ ఆర్థిక సాయం చేసి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు చెర్లోపల్లి ఆంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## అసభ్యకరంగా తిడుతున్న తెనాలి పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వర్లు



బాపట్ల జిల్లా ప్రజా పాలన7 : నేను సయ్యద్ ఆరీఫా గత కొన్ని సంవత్సరముల చందోలు గ్రామములో నివసించుచున్నాను. ది. 28-05-2018వ తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా అమర్తలూరు మండలం, కూచిపూడి గ్రామానికి చెందిన మునిపల్లి వెంకయ్య దగ్గర నుండి కొల్లూరు మండలం, రావికంపాడు శివారు, క్రాప గ్రామ పంచాయితీఏరియాలో, డి.నెం. 10-15-1దు గల ఆర్.సి.సి. దాదా ఇల్లును తెనాలి చేరిన రావికంపాడు డి.నెం. 105-1రు. వెంకటేశ్వర్లు (పంచాయితీ సెక్రెటరీ) 8/8. నుబ్బులు కొనుగోలు చేయించినారు. దస్తావేజు నెం. 1078/2018 సదరు డాక్యుమెంటుపై సాక్షి సంతకం చేసినాడు. అప్పటి నుండి నా భర్త మేము కొనుగోలు చేసిన ఇంటిని అప్పటి నుండి తెనాలి వెంకటేశ్వర్లు (పంచాయితీ సెక్రెటరీ) డి. నెలకు రూ. 8000/-ల చొప్పున అద్దెకు ఇచ్చినాము. నేను అద్దె అడుగుతుంటే ఇల్లు నా పేరు మీరే ఉంది. బిల్డింగ్ నాదే. నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అని నన్ను అసభ్యకరముగా తిడుతూ ఉండేవాడు. అప్పుడు నేను కొల్లూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినాను. కాని ఇప్పటివరకు ఎ పట్టించుకొనలేదు. ది. 22-07-2019న మేము గుంటూరు ఎస్.పి. కి నేను నా భర్త కలసి కంప్లైంట్ ఇచ్చినాము. కాని మాకు ఎటువంటి న్యాయము జరుగలేదు నేను నా భర్త కలిసి మాకు రావలసిన అద్దె బకాయి వసూలు నిమిత్తం క్రాప గ్రామం. తెనాలి వెంకటేశ్వర్లు (పంచాయితీ సెక్రెటరీ) ను అడుగగా నా పలుకుబడిని ఉపయోగించి ఇంటి పన్ను, కరెంటు : జల్లు నా పేరు మీదే వేయించుకున్నాను. ఇంకా ఇల్లు నాది అని బిగ్గరగా అరుస్తూ మమ్ములను అసభ్యకరముగా తిడుతూ నా మీద చేయి వేసి చీర లాగి జాకెట్ చించినాడు. నా రొమ్ముల మీద చేయి వేసి బయటకు నెట్టివేసినాడు. నాతో వచ్చిన నా భర్త గొడవను నివారించుటకు ప్రయత్నించగా. తెనాలి వెంకటేశ్వర్లు (పంచాయితీ సెక్రెటరీ) మీపై ఎన్.సి. ఎన్.టి. కేసుపెట్టి మిమ్ములను జైల్లో వేస్తాను. మీ కొడుకుని కిడ్నాప్ చేసి చంపేస్తానని బెదిరించాడు. ప్రస్తుతము నా ఆరోగ్యము బాగోలేదు. నాకు సర్జరీ అయినది. ఫైనాన్షియల్గా ఇంట్లో పరిస్థితి. టాగోలేదు. తింటానికి కూడా కష్టముగా ఉన్నా ఇ.ఎమ్.ఐ.లు కట్టుకుంటున్నాము. తెనాలి వెంకటేశ్వర్లు ఇంతవరకు మాకు ఎటువంటి అద్దె ఇవ్వలేదు. ఇల్లు ఖాళీ చేయమంటే బెదిరిస్తున్నాడు. ఎస్.సి. ఎస్.టి కేసు పెడతాను అంటున్నాడు. మా ఇంటిలో అతను ఉంటూ ఫేక్ డాక్యువెంట్స్ సృష్టించి మానసికముగా మమ్ములను ఇబ్బంది పెడుతున్నాడు. ఆ ఇంటికి సంబంధించిన అన్నీ డాక్యుమెంట్ నా భర్త పేరు మీద ఉన్నవి. కావున కామందుల వారు నా యందు దయ ఉంచి తన పలుకుబడిన ఉపయోగించి. కరెంటు బిల్లు మార్చుకొని చీటింగ్ చేసిన. నాపై అసభ్యకరముగా ప్రవర్తించిన, నా కొడుకుని చంపుతా అని బెదిరించిన తెనాలి వెంకటేశ్వర్లు (పంచాయితీ సెక్రెటరీ) పై తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసినదిగా మరియు మాకు రావలసిన అద్దె బకాయిలు ఇప్పించి.

మాకు న్యాయం చేయగలరని తెనాలి వెంకటేశ్వర్లు ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ఇలాంటి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి మోసాలు చేసే అతన్ని చట్టపరంగా అతనికి శిక్ష పడేలా చేసి అతను. అతని ఫ్యామిలీ వలన మా ఫ్యామిలీకి ప్రాణ హాని ఉన్నది. కావున మాకు రక్షణ కల్పించగలరని ఎస్.పి గారిని మిక్కిలి వినయపూర్వకముగా కోరి ప్రార్థించుచున్నాను.






## చేనేత వృత్తికి ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వం

**బాపట్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ ఆలోచింపచేసిన జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ**




చీరాల, ఆగష్టు 07, ప్రజాపాలన : చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, జిల్లా ఇన్చార్జి కలెక్టరు సిహెచ్.శ్రీధర్ తెలిపారు. జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని, చీరాలలో ఘనం గా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గడియారస్తంభం సెంటర్ వరకు, చేనేత కార్మికులు ప్లకార్డులు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. చేనేతలను ఆదుకోవడానికి,ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, జిల్లా ఇన్చార్జి కలెక్టరు సిహెచ్ శ్రీధర్ అన్నారు. చేనేతలని ఆదరించడానికి, ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. చేనేత వస్త్రాల కొనుగోలుతో, పరోక్షంగా నేత కార్మికులను ఆదుకోగ లమన్నారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. బాపట్ల జిల్లాలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నా రన్నారు.నేత వస్త్రాలకు చీరాల ప్రాచుర్యం పొందిందన్నారు. చేనేతలను ఆదుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తాన్ని, సమర్ధంగా అమలు చేస్తుందని, శాసనమండలి సభ్యురాలు పోతులసునీత అన్నారు. రాష్ట్రంలో చేనేత రంగం కనుమరుగయ్యే పరిస్థితిలో ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలు,కార్యక్రమాలను ప్రవేశపెట్టారని,గడిచిన నాలుగేళ్లలో రూ. 4వేల కోట్లు, నేతన్నల అభ్యున్నతికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. చట్టసభల్లో ఇరువురు నేతన్నలకు అవకాశం కల్పించారని, నాలుగు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటుచేసి, సామాజిక న్యాయం దిశగా, రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రాజవర్ధన్, ఆర్.డి.ఓ.సరోజినీ, తహశీల్దార్ ప్రభాకరరావు, డి.ఓ.సిహెచ్.ప్రశాంత్, జెడ్పిటీసీ సభ్యురాలు పద్మిని, బిసి కమిషన్ మెంబ ర్ అవ్వారు ముసలయ్య, జాతీయ చేనేత ఐక్య వేదిక ఉపాధ్యక్షులు ఎ.నారాయణ, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 08త, ఆగష్టు 2023

## దేశం పరిస్థితి ఇలా ఎందుకున్నది?

డబ్బు ఐదేండ్ల స్వాతంత్ర్యం. విదేశాల్లో ఎక్కడచూసినా భారతదేశ మేధావులు. దేశంలో 40 శాతం ఉత్సాహవంతులైన యువత. కన్నపిల్లల మీద అమిత ప్రేమ ఉండి వారికోసం తమ సమయం, ధనం ఏదైనా ఖర్చుపెట్టే అమ్మత హృదయులైన తల్లిదండ్రులు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత సారవంతమైన భూమి, జీవనదులు, కష్టపడే రైతులున్న దేశంలో ఇంకా సమస్యలెందుకున్నట్టో. యూట్యూబ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో మోసం చేసే బాబాలు, జ్యోతిష్యులు, ఉద్రిక్తతలు పెంచే వీడియోలు తప్ప యువతకు నిజంగా పనికివచ్చేవి 10 శాతం కూడా లేవు. తమ కాళ్ల మీద తాము నిలబడాలనే స్వాతంత్ర్యం కంటే ఇంట్లో పెద్దవాళ్ల మాట వినకూడదన్నదే స్వాతంత్ర్యం అనుకుంటున్నారు యువత. అటువంటి వాళ్లను అర్థం చేసుకోలేక పెద్దవాళ్లు బాధపడుతున్నారు. భారత దేశంలో అన్ని రకాల ప్రకృతి, మానవ వనరులు ఉన్నాయి. అయి నా మరెందుకు దేశం ఇంకా సమస్యలతో సత మతమౌతున్నది. చదువుకున్నవారికి సరైన ఉద్యోగాలు లేవు. రైతులకు వసతులు లేవు. తల్లిదండ్రులకు పిల్లల ఆదరణ లేదు. ఉద్యోగాలున్నా సరైన జీతాల్లేవు. ఈ పదేండ్లలో పెరిగిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, విస్తరించిన వ్యాపారాలతో భారతీయులు రెండు వర్గాలుగా చీలిపోయారు. ధనవంతులు, పేదవాళ్లు. ఉన్నవాళ్లు లీటర్ 3 లక్షల హిమాలయాల మంచినీళ్లు తాగుతుంటే, కటిక పేదవాళ్లు కుంటలలో నీళ్లు పట్టుకుంటున్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తిండి ఇవ్వకపోయినా కనీసం ప్రాణం నిలిపే తాగునీరు ఇవ్వలేకపోయిందా? అసలు ఈ దుస్థితికి కారణాలు కనుక్కుంటే, పరిష్కారాలు చూసుకోవచ్చు. వెయ్యేండ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో ముఖ్య అవసరాల గురించి అప్పటి నాయకులు ఆలోచించారా? 1947 వరకు తొక్కిపెట్టబడిన ప్రజలకు ఏం కావాలి? సరిపోయినంత ఆహారం, తెలివిని ఉపయోగించటానికి విద్య, ఆరోగ్యానికి వైద్యం. మరి మొదటి ప్రధాని ఏం చేశారు? దేశమంతా కావలసిన సాగునీటికి ప్రణాళికలు వేశారా? లేదు. 90 శాతం నిరక్షరాస్యులుగా ఉన్న ప్రజలకు నిర్బంధ విద్య 12వ తరగతి దాకా విధించి, పాఠశాలలు తెరిచారా? లేదు. ఐఐటీలు, ఐఐఎంలు తెరిచి అప్పటికే విద్యార్హతలున్నవారు ఇంకా పైకి చదవటానికి దోహదం చేశారు. ఆ ప్రయత్నం దేశం కోసమైతే బాగుండేది కానీ, ఆ విద్యార్థులు ప్రజాధనంతో చదువుకొని డిగ్రీ రాగానే అమెరికా వెళ్లిపోయారు. వైద్య వృత్తిలోనూ అదే జరిగింది. ఇంజినీర్లు, మేనేజర్లు, డాక్టర్లు ఇలా తెలివైనవారి మేథోవలస జరిగి మన ప్రధాని నె హ్రూ అమెరికాకు 'జాతిపిత' అయ్యారు. అంత విలువైన విద్య గరిపినవాళ్లకు కనీసం ఐదేండ్లు దేశంలోనే పని చేయాలన్న నిబంధన పెట్టాలని అప్పటి మన ప్రధానికి తట్టలేదు. ఎరిత్రియా అన్న తూర్పు ఆఫ్రికా దేశంలో బీఏ చేసినవాడు కూడా పదేండ్లు దేశంలోనే పనిచేయాలనే నిబంధన ఉన్నది నేటికీ. మరి విదేశాల్లో చదివిన నెహ్రూకు ఆ తెలివి ఎందుకు లేదో ఆశ్చర్యమే! లేక కావాలనే అలా చేశారా? ఇక ఆహారం అందించే రైతుకు కావలసిన నీరు, విద్యుత్తు, పెట్టుబడి ప్రభుత్వం ఏర్పాటు చేసిందా అంటే అదీ లేదు. నేటికీ 75 శాతం వ్యవసాయదారులు వర్షం మీదే ఆధారపడుతున్నారు. ఇక సునామీ లాగ విరుచుకుపడ్డ ప్రపంచీకరణలో బాగుపడ్డది వ్యాపారస్థులు. నష్టపోయినది సామాన్య ప్రజలు. గాంధీజీ ఒక మాటన్నారు 'వ్యాపారం విజృంభిస్తే మానవ విలువలు నశిస్తాయి'. (వేర్ కామర్స్ డామినేట్స్, దేర్ మోరల్స్ డిగ్రేడ్) అని. ఇప్పుడు అదే చూస్తున్నాం. అధిక సమయం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము, తమ రాజకీయ నాయకుల అవినీతిని కాపాడుకుంటే, ఇప్పుడు ఒక దశాబ్ద కాలం నుంచీ పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ తన గుంపును గుజరాతీ కార్పొరేట్లకి కుదించింది. తమది అవినీతి రహిత పార్టీ అని గొప్పలు చెప్పుకొంటున్నది. ఇప్పుడు అందరికీ వస్తున్న సందేహం అవినీతి ఎక్కువ ప్రమాదకరమా? ఆశ్రిత పక్షపాతం అంతకంటే ప్రమాదకరమా అని! రెండోదే ఎక్కువ ప్రమా దం అనిపిస్తున్నది. ఆ వ్యాపారస్థులు ప్రపంచ కుబేరులవుతుంటే దేశంలో తలసరి ఆదాయం క్షీణించిపోతున్నది. ఈ తొమ్మిదేండ్ల కాలంలో కొన్ని కోట్ల మంది దిగువ, మధ్య తరగతివారు పేదరికంలోకి, మధ్య మధ్యతరగతివారు దిగువకి, ఎగువ మధ్య తరగతివారు తమ కిందివర్గమైన మధ్య మధ్య తరగతికి జారిపోయారు. ఉద్యోగాలు, ఉపాధిలేని యువతలో నేర ప్రవృత్తి పెరుగుతున్నది. ఆర్థిక వనరులు సరిగా లేక సంసారాలు విసుగు, నిరాశతో అవిచ్ఛిన్నమవుతున్నాయి. డబ్బుకు తప్ప ఇంక దేనికీ విలువ ఇవ్వకుండా తయారవుతున్నారు దాదా పు 100 కోట్ల మంది. ఇంక భవిష్యత్తు ఊహించాలంటేనే భయంకరంగా కనిపిస్తున్నది. ఇక ఇండియా షైనింగ్ అని బీజేపీ ఎప్పటినుంచి మొదలుపెట్టిందో సగటు భారతీయులు అదే నిజమని నమ్మి గొప్పలు చెప్పుకోవడమే తప్ప, నిజమైన విలువలేమిటో తెలుసుకోవటం లేదు. రామాయణం, మహాభారతం, భగవద్గీత మనదనే ప్రవచనాలు వింటున్నారు కానీ, అసలు విలువలు పాటించటం లేదు. భగవంతుడంటూ నైరూప్య (అబ్‌స్ట్రాక్ట్) ప్రవచనాలు యువతకు రుచించటం లేదు. ఏ పనీ లేనివాళ్లు ప్రేమలని వెంటపడి వాళ్లని వీళు, వీళ్లని వాళ్లు మోసం చేసుకుంటూ చంపేదాకా వెళ్తున్నారు. శాస్త్రీయమైన విజ్ఞానం అం దించేవాళ్లే లేరు. యూట్యూబ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో మోసం చేసే బాబా లు, జ్యోతిష్యులు, ఉద్రిక్తతలు పెంచే వీడియోలు తప్ప యువతకు నిజంగా పనికివచ్చేవి 10 శాతం కూడా లేవు. తమ కాళ్ల మీద తాము నిలబడాలనే స్వాతంత్ర్యం కంటే ఇంట్లో పెద్దవాళ్ల మాట వినకూడదన్నదే స్వాతంత్ర్యం అనుకుంటున్నారు యువత. అటువంటి వాళ్లను అర్థం చేసుకోలేక పెద్దవాళ్ళు బాధపడుతున్నారు. ఆర్థికంగా తృప్తి కాక, సంసారంలో బాధలతో కోట్ల కుటుంబాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. అసూయ, ద్వేషాలతో ప్రజలు దిగజారిపోతున్నారు. సంయమనం, నిజాయితీ, నిబద్ధత, పక్కవాడి ప్రగతి చూసి సంతోషించటం, బీదవారికి దానం చేయటం లాంటి గుణాలు మాయమవుతున్నాయి. మరి ప్రజలను ఎలా బాగుచేయాలో ఆలోచించవలసిన అవసరం, బాధ్యత ప్రతి భారతీయుడి మీద ఉన్నది.

# దళితుల గుండెచప్పుడు గద్దర్

గద్దర్ గుండెకు గుండు తగిలిందన్న రాత్రి మనస్సు ఎంతో ఆందోళనకు గురయ్యింది. గద్దర్ అంటే ఒక సామాజిక సాంస్కృతిక శక్తి, మహోజ్వల విప్లవ శక్తి, తన పాటనే తూటా చేసి ఒక అర్ధ శతాబ్ది ఈ సమాజాన్ని తన వైపు తిప్పు కొన్న సాంస్కృతిక యోధుడు. ఈయన గుండెల్లో ఎవరు బుల్లెట్స్ దించారు? తప్పక ఇది అగ్రకుల ప్రభుత్వం చేసిన పనే. ఇటీవల గద్దర్ ప్రజాసమస్యలపైన తానే స్వయంగా రోడ్డుకు వస్తున్నారు. ముఖ్యంగా ఎన్‌కౌంటర్స్ శవాలను తమ తల్లిదండ్రులకు అప్పచెప్పాలనేది ఆయన ప్రధానమైన డిమాండ్, ఇది పోలీసులకు అసలు కొరుకుడు పడటంలేదు. ఆ మధ్యలో నల్గొండ ఎస్.పి హెచ్చరించాడు కూడా. ఒక సాంస్కృతిక యోధుడు క్రియాశీలక ప్రజా ఉద్యమాల్లోకి చొచ్చుకురావడం. ప్రభుత్వానికి మింగుడు పడని విషయం. అందులో ఆయన ఇటీవల తెలంగాణా హక్కుల పోరాటానికి కూడా పిలుపు నిచ్చారు. గద్దర్ పాటేకాదు, ఆయన మాట కూడా ఉద్యమరూపం ధరిస్తావుంది. ఆ మధ్యలో ఆయన అసెంబ్లీలోకి చొచ్చుకుపోయి సంచలనాన్ని సృష్టించారు. ఆయన ఏ రంగంలోనైనా కాలు పెడితే అది శక్తి వంతం అవుతుంది. ఎ.పి.పి.యల్.సి. నామమాత్రంగా చేస్తున్న పనిని ఆయన ఎంతో శక్తి వంతంగా నల్గొండ ఎన్‌కౌంటర్ ఇన్సిడెంట్ తరువాత తీసుకొచ్చారు. ఒక నాడు తాను నమ్ముకొన్న పార్టీ తనను నిషేధించినా. తనను అవమానపరచినా, ఆయన చిత్తశుద్ధితో క్షమాపణ చెప్పి అదే పార్టీలో కొనసాగడమేగాకుండా, ఒక ఉద్యమకారుడిగా, ఆందోళన కర్తగా మలుపు తీసుకొన్నాడు. ఒక విప్లవ పార్టీకి అనుబంధంగా సాంస్కృతిక యోధుడుగా ఉండటం చాల కష్టమైన పని. ఒక ప్రక్క పార్టీ తన సిద్ధాంతాల కనుగుణంగా తన కార్యక్రమాలు చేసుకొంటు పోతోంది. ఆ చర్యలకు వెంటనే ప్రభుత్వం రివేంజ్ తీసుకోవాలనుకొంటుంది. అందుబాటులో రక్షణ లేకుండా వుంటే వారి మీద ఈ ప్రతిచర్య జరిగిపోతుంది. రామనాథం విషయంలో ఇలానే జరిగింది. ఎ.పి.సి.యల్.సి మేము పీపుల్స్ వార్‌కు అనుబంధంకాదని ప్రకటించుకొన్నా ఈ పరిస్థితి తప్పడంలేదు. మరి స్వయానపార్టీకి అనుబంధ సంస్థ జననాట్యమండలి మీద ప్రభుత్వానికుండే వ్యతిరేకతను గూర్చి వేరుగా చెప్పనవసరంలేదు. అందులో గద్దర్ వంటి శక్తి వంతమైన కళాకారుని విషయంలో వేరే చెప్పనవసరంలేదు. ప్రభుత్వం ఎప్పుడు ఈయన గొంతు నొక్కుదామా అని చూస్తావుంటుంది. దళిత ఉద్యమానికి పోలీసుగుళ్ళు నిరంతరం తగులుతూనే వున్నాయి. ముఖ్యంగా కారంచేడు ఉద్యమానికి మద్దతుగా 'ఎన్‌కౌంటర్' అనే పత్రిక సంపాదకుడు దశరథరామ్‌ను ఆనాడు వ్యాస్ నిర్దాక్షిణ్యంగా చంపిన విషయం మరచిపోకూడదు, కేవలం ప్రతికలలో వ్రాసినందుకే అలా చంపివేశారు. రసూల్ అనే పాత్రికేయుణ్ణి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్రాసినందుకు చంపివేశారు. పౌరహక్కుల ఉద్యమంలో భాగస్వాములైనందుకు డా॥ రామనాథాన్ని, నర్రా ప్రభాకర్ రెడ్డిని ఈ ప్రభుత్వాలు కాల్చిచంపాయి. ఇక్కడ మనం గమనించవలసిన అంశం ఏమిటంటే ప్రభుత్వ అణచివేతని, దోపిడిని హతం చేయడానికి ఒక పోలీసు బృందాన్ని ప్రభుత్వం రూపొందించారు. దాన్ని గ్రెహౌండ్స్ అంటారు. ఈ గ్రెహౌండ్స్ ఐ.జి.పి అరవింద రావు ఈయన గతంలో చుండూరు ఉద్యమం నడిచేటప్పుడు గుంటూరు రేంజి డి.ఐ.జి. అప్పుడు చుండూరు ఉద్యమాన్ని అణచాలని ప్రయత్నించారు. కాని ఇతని వల్ల కాలేదు. క్రూరత్వాన్ని ఆయుధంగా చేపట్టిన వాడెవణ్ణి ప్రతిభ వున్నవాడిగా పరిగణించలేము. ఏ ప్రభుత్వం వచ్చినా అరవిందరావును ఆ ప్రభుత్వం తమ ప్రత్యర్థుల మీద దాడికి, విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాల మీద అణచివేతకు ఉపయోగించుకొంటున్నాయి. గద్దర్ పైన గ్రాహౌండ్స్ కాల్పులు జరిపాక జరిగిన బంద్‌ను విజయవంతం చేసి నేను వెంటనే హైదరాబాద్ వెళ్ళి గద్దర్‌ను ఇన్‌టెన్‌సివ్ కేర్‌లో చూశాను. ఆయనకు నమస్కరించాను. ఆయన బాగానేవున్నాను అని చెప్పారు. నిజంగా ఆయన్ని చూడడంతో గుండె తరుక్కుపోయింది. కళ్ళు అర్ద్రమైనాయి. ఒక సాంస్కృతిక యోధుడు, హృదయం కలిగిన మనిషి, మానవతాధీరుడు, విప్లవ స్రవంతిని మన కళ్ళముందే కాల్చి కుప్ప కూల్చడమా ఎంతో గుండెవున్నవాడు కాబట్టి, పోలీసు కాల్పులను తట్టుకొని బ్రతికాడు. పిరికి పందలైతే గుండు పేలేటపుడే గుండాగి చావరా! ఎంత ధైర్యవంతుడు కన్నుల్లో



కొంచెంకూడా దుఃఖంలేదు. ఆత్మస్థైర్యానికి పెట్టిన కోటగా కనిపించాడు. పునరుజ్జీవనం అంటే ఏంటో అనుకున్నాను. కళ్ళముందే బొమ్మ కట్టింది. ఆక్సిజన్, సెలైన్, మందులు మాకులు మాత్రమే గద్దర్‌ని బ్రతికించాయంటే నమ్మలేము. అతని మానసికశక్తి ఆయన్ని పునరుజ్జీవింపజేసింది. ఆయనికి వైద్యం చేస్తున్న ఒక డాక్టర్ గద్దర్ ఇంతకు ముందుకంటే ఆరోగ్యంగా బయటకు వస్తారు అన్నారు ఎంతో ఆనందం కలిగింది. బయట గద్దర్ భార్య విమలగారు కూర్చొనివున్నారు. 'అన్నా' అని ప్రేమగా పలకరించి, గద్దర్ కుమారుడు సూర్యంకి పరిచయం చేశారు. విమల గారితో గద్దర్‌పై జరిగిన దాడి వివరాలనడిగాను. అసలు గద్దర్ పేరు విఠల్, మెదక్ జిల్లా తుప్రాన్ గ్రామంలో పుట్టాడు. గాంధీ మరణించిన రోజనుకుంటా బర్త్ డే సరిగా తెలియడం లేదు. తండ్రి శేషయ్య, తల్లి లచ్చుమ్మ, సిరిమల్లె చెట్టుకింద లచ్చుమమ్మ లచ్చుమమ్మ. అనే పాటతో ఆమె దళితులందరికి తల్లిగా మారింది, గద్దర్ చిన్నప్పటినుండి కళాజీవి. ఆ చెయ్యి, ఆ కాలు, ఆ వేళ్ళు, ఆ కనుబొమ్మలు అన్ని ఆడుతూనే వుంటాయి. ఆయన నడకలో కూడా ఏదో ఒక లయ వుంటుంది. చిన్నప్పటి నుండి ఆయన అంబేద్కర్ ఆలోచనల్లో ప్రవహించాడు. 1975 నవంబర్‌లో విమలను వివాహం చేసుకొన్నారు. 1975 నుండి బ్యాంక్ ఉద్యోగం చేస్తు 1984లో పూర్తిగా ఉద్యోగాన్ని వదిలివేసి ప్రజాఉద్యమాల్లోకి వచ్చారు. 1976 ప్రాంతాలనుండి విప్లవోద్యమానికి ఆకర్షితుడై 1980లో జననాట్యమండలిని స్థాపించారు. 1976 నుండి 1997 వరకు సుమారు 20 ఏండ్ల ఆయన ఒక సాంస్కృతిక స్రవంతిగా సాగారు. పల్లెల్లో గుడిసె సూరుల్లో తగిలించి వున్న డప్పుకు ప్రాణంపోసి నడిరోడ్డ మీదకి తీసుకొచ్చి దళిత సాంస్కృతిక విప్లవ భావజాలానికి వారధికట్టాడు. కృతిమ రంగ స్థలాల నడుములు విరగగొట్టి, గోసి గొంగడి వున్న దళితుణ్ణి తుడుము నాదాల మధ్య రంగస్థలం ఎక్కించి, 'లేలారే' అనే గిరిజన 'బ్యాలే లను జనం గుండె చప్పుళ్ళుగా మంచి పాట మధ్యలో వ్యంగ్యోక్తితో కూడిన మాట, మాట మాటకి మధ్య ఒక వూనిక, నృత్యరూపకాలను మధ్యలో సమన్వయించి సామాజిక విప్లవ కళాస్రవంతిగా గద్దర్ వస్తున్నాడంటే ఆ నేల ఈనేటట్లు జనం ప్రవాహాలు ప్రవాహాలుగా కమ్ముకునేటట్లు కలసి నాట్యం చేసేటట్లుగా ఆయన ప్రజ్వలించాడు. కరుడు కట్టిన పోలీసులు కూడా ఆయన పాటకి ఆటకి గుండెకదిలి, ఆయన జననాట్య మండలి ప్రదర్శన చూడడం కోసం ఎగబడేవారు 'జననాట్యమండలి' అనే బ్యానర్ మీద ఆయన వందలాది కళాకారులను తీర్చిదిద్దాడు. అన్ని తరగతుల జనం పీడనకు సంబంధించిన పాటలను ఆయా జీవనశైలికి సంబంధించిన బాణీల్లో తీసుకువచ్చారు. గ్యాంగోళ్ళు, వడ్డెరోళ్ళు, పోలీసోళ్ళు ఒకరేమిటి జీవితం ఎక్కడుంటే, శ్రమ ఎక్కడుంటే అక్కడనుండి భావజాలాన్ని త్రవ్వి శ్రుతి చేసి పాట గట్టాడు గద్దర్. తెలుగునేలలో ఈ యుగం మనిషి ఎవరు అంటే 'గద్దర్' అనక తప్పని జీవితాన్ని, జీవనశైలిని ఆయన ప్రదర్శించారు. గద్దర్ సాంస్కృతిక ప్రదర్శనలలో తన వ్యక్తిత్వంలోని అనేక సూక్ష్మాంశాలు ప్రవేశపెట్టారు. ముఖ్యంగా నాజర్ లాగా ఆయన కళ్ళలో భావావేశం మరువరానిది. "నీపాటపాడుతున్నమో అన్నా గంగన, నీ ఆట ఆడుతున్నామో. అన్నా ఓ గంగనా" అన్న పాట గద్దర్ పాడుతున్నప్పుడు వీర రసావిష్కృతమైన ఆయన కళ్ళు ఒక్కసారి కరుణ మౌతాయి. ఆయన వెంటనే కరుణ రసాన్నుండి రౌద్రరసానికి సింహం దూకినట్లు దూకుతాడు. అప్పుడు గొంగళి విజయ పతాక వలే లేచిపడుతుంది. ఆయన బెబ్బులిలా పాలక వర్గాల మీద ఒక అరుపు అరిచినపుడు ఆకాశం ప్రతిధ్వనిస్తుందనిపిస్తుది. ప్రజల నాలుకల మీద నర్తించే పదాలను వేమన, నాజర్‌ల తర్వాత అంత బలంగా వీధుల్లోకి తెచ్చినవారు గద్దర్ అనక తప్పదు, ప్రకృతిని విప్లవంలో రంగరించటం గద్దర్‌కి వెన్నతో పెట్టిన విద్య, పోలీసు కాల్పులకి గురైన చెల్లిని గూర్చి వ్రాస్తు 'చెల్లెలా నా చెల్లెలా, అడవి బతుకు కన్నుల్లో వెన్నెలా అంటూ ప్రకృతంతా గొల్లునేడ్చెను–చెల్లి నవ్వులు లేవాని, కొండనదులు పారవాయెను – అండదండలు ఏవాని' సూర్య, చంద్రుల్నే కాకుండా వెన్నెల్ని కళాత్మకంగా విప్లవంలోకి రంగరించాడు గద్దర్. ఆయన వుండేది హైద్రాబాద్ అయినా ఆయన గుండె కొండ కోనల్లో విహరించేది. చీకటిని చెండాడటానికి చీకటక్కవైనావు' అన్న గద్దర్ ఎంత గొప్ప కళాకారుడో అంత గొప్ప కవి కూడా. ఆయన మనసునందు నర్తిస్తూనే చిత్రాలు గీస్తాడు, "నెత్తంతా మాసింది రైకంతాసినిగింది, కొత్తది కొననీకు పైసాలు లేవాయె – అయ్యోకుంచి పేల్కలు గట్టించుమమ్మో, లచ్చుమమ్మా నీ కాలంత ఆనింద లచ్చుమమ్మా" – అని లచ్చుమమ్మను మనముందు బొమ్మకట్టిం చడమేగాక, ఆమె జీవన చిత్రాన్ని కదలికలతో కూడా చూపిస్తారు గద్దర్. నిజానికి నక్సలైట్ వుద్యమం ఎన్ని చీలికలైనా దాని ఐక్యత చిత్రంగా గద్దర్ సమాజం ముందు ప్రదర్శితమై, సాయుధ పోరాట నినాదానికి ప్రాణం పోసి, జన సామాన్యం చేత ఆ సిద్ధాంతాన్ని అంగీకరింప చేస్తాడు. ఈ సందర్భంలో గద్దర్ సాంస్కృతిక ప్రదర్శనాశక్తిని మనముందుకు పరిశీలిస్తున్నామంటే కొన్ని సందర్భాల్లో సాయుధ దళాలకు భయపడని ప్రభుత్వాలు గద్దర్ ప్రదర్శనలకు భయపడ్డాయి. సాయుధ దళాలకు ప్రతీకగా పోలీసు దళాలు పెంచవచ్చును. సాంస్కృతిక దళానికి ప్రతిగా ప్రభుత్వం ఏమి చేయాలో వారికి అర్థం కాలేదు. వారి టీవీలు, రేడియోలు, గద్దర్ ప్రదర్శనల ముందు నిలబడలేక పోయాయి. ఆయన ప్రదర్శన ఎక్కడన్నా వుందంటే పోలీసులకు చాలా కంటక పరిస్థితి ఏర్పడేది. ప్రజలను అదుపు చేయలేరు. ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరు. ప్రజల్లో సాయుధ విప్లవంపై పెరుగుతున్న భావ స్ఫూర్తిని సానుభూతిని అడ్డుకోలేని పరిస్థితి ఏర్పడింది. గద్దర్ కొరకరాని కొయ్యగా ప్రభుత్వానికి తయారయ్యారు. కారంచేడు సంఘటన తరువాత గద్దర్ వాయిస్ దళిత ఉద్యమానికి కూడా ఊపిరినిచ్చింది. కారంచేడు సంఘటనను ఆధారం చేసుకొని 'దళితపులులమ్మ' పాటను ఆయన 1985 సెప్టెంబర్ 1న ఛలో చీరాల సభా వేదిక మీద పాడారు. నిజానికి దళిత ఉద్యమానికి ఈ పాట ప్రాణం పోసింది. కారంచేడు దళితులు పిరికిపందలు కారని వారు కమ్మ భూస్వాములతో పోరాడి చనిపోయారనే సత్యాన్ని ఈ పాటలో సజీవంగా ముందుకు తీసుకొచ్చారు.

దళిత పులులమ్మ
కారం చేడు భూస్వాములతోటి
కలబడి నిలబడి పోరుచేసినా ॥దళిత॥

దళితులను పులులుగా వర్ణించి దళిత పులులు పల్లెల్లో సాయుధులైన భూస్వాములను ఎలా ఎదుర్కొంటున్నారో ఈ పాటలో ఆయన కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

"కారంచేడులో కలదొక పల్లె
పల్లె పేరు రా మాదిగపల్లె"

అంటే కారంచేడు కథను పల్లె పల్లెకు గుండె గుండెకు వినిపించాడు. దళిత ఉద్యమం సాయుధ వుద్యమం కావాలని గద్దర్ ఆశించేవాడు. అందుకే దళిత ప్రజాస్వామిక ఉద్యమాన్ని నాయకత్వాన్ని ఆయన ఎద్దేవా చేసేవాడు. ఆ సందర్భంలో ఆయనొక ప్రజాస్వామిక శక్తి అని గద్దర్ మరచేవాడు. కొద్దిపాటి ఈ అవగాహన లోపాలున్నా మొత్తంగా గద్దర్ సాంస్కృతిక శక్తి వల్ల అటు విప్లవోద్యమ భావజాలం ప్రజల్లో బలం వెళ్ళింది. ఇటు దళిత వుద్యమం కూడా అంతే బలపడింది. గద్దర్ ఆచరణలో సామాజిక తాత్వికుడుగా దళిత తత్వాలు పాడతాడు. గద్దర్ నీకిష్టమైన పాటేదంటే "ఏలరో ఈ మాదిగ బతుకు" అంటాడు. నిజానికి ఈ పాటలో ఈ దళిత కులాల జాతీయతను ఎలుగెత్తి చాటాడు గద్దర్.

"యాలరో యీ మాదిగ బతుకు –
మొత్తుకుంటే దొరకుదురా మెతుకు
బంగారు పంటలిచ్చె – భరత గడ్డమనది
గంగమ్మ ప్రవహించే – పుణ్యభూమి మనది
గంగ యమున బ్రహ్మపుత్ర కృష్ణ పెన్న కావేరి
ఎన్నెన్నో జీవనదులు – ప్రవహించే జీవగడ్డ
మాల మాదిగలకే – మంచినీల్లు కరువాయే॥

అని గద్దర్ సామాజిక తత్వాన్ని, సామాజిక సమస్యని దళిత జాతీయ దృక్పథంలో అనేక పాటల్లో విశ్లేషిస్తాడు. దళిత ఉద్యమంలో పాటలుపాడే దళాలన్ని అవి ఏ పేరుతో వున్నా గద్దర్, మాష్టార్జీ ప్రభావంలోనే పాటలు పాడుతూ వచ్చాడు. అందుకే దళిత వుద్యమం మీద గద్దర్ ప్రభావం సాంస్కృతికంగా బలంగా వుందనక తప్పదు. ఈ విధంగా సమకాలీనమైన రెండు ప్రధాన ఉద్యమాలపై బలమైన ప్రభావాన్ని నెరవగలిగిన గద్దర్‌ను చూస్తే ప్రభుత్వానికి గుండెదడ వుండడం సహజం. ప్రధాన వుద్యమ స్రవంతులకు ప్రేరణశక్తిగా, రణశక్తిగా ఉండడమేకాక గద్దర్ సమకాలీన సమస్యల మీద స్పందించడంలో కూడా ముందుంటారు. ధరల పెరుగుదల విషయంలో, సారాయి వ్యతిరేక పోరాటంలో స్త్రీలతో కలసి నడవడంలో గద్దర్ ఎంతో ప్రతిభావంతంగా పనిచేసారు.

"గాసు నూనేకోసమేమో – కోసంత లైనుగడితే
డబ్బాలు సప్పుడు చేసి దర్వాజ మూసుకునే
ఖాళీ డబ్బాతోని – గడపలో అడుగు పెడితే
నీ బుడ్డి దీప మారిపోయే– నాగులో నాగన్న
నీ గుడిసంత చీకటాయే – నాగులో నాగన్న"

ఈ పాట మధ్య తరగతి జీవులను కూడా కదిలించింది. గద్దర్ ఇలా అన్ని సమస్యల ఎడల ప్రతిస్పందించి రోడ్డుకు రావడం నిరంతరం ప్రజలను ఉద్యమాలవైపు పురికొలపడం, ఉద్యమీకరించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. ఆయన నడకను, ఊపును, సాంస్కృతిక శక్తిని గొంతును నొక్కాలనే అనేక ప్రయత్నాలు ప్రభుత్వం ప్రత్యక్షంగా పరోక్షంగా చేసింది. ప్రభుత్వం వల్ల కాలేదు. ఈ మధ్యలో పార్టీకి ఆయనకి మధ్య జరిగిన రాజకీయ సాంస్కృతిక సంభాషణ బహిర్గతమైనది. గద్దర్ ఈ అంశాలను తట్టుకొని మరల ప్రజావుద్యమాల్లోకి చొచ్చుకొచ్చాడు. ఎన్‌కౌంటర్ పేరు పెట్టి చెట్లకు కట్టేసి పోలీస్ స్టేషన్లలో కొట్టి కాల్చిచంపుతున్నా నక్సలైట్‌ల శవాలను వారి తల్లిదండ్రులకు, బంధువులకు చూపించకుండా దిక్కు మొక్కు లేకుండా కాల్చి వేయడంపై గద్దర్ గుండె కదిలింది. ఆయన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొన్నారు.

మహాకవి డా॥ కత్తి పద్మారావు
సామాజిక ఉద్యమ నిర్మాత
9849741695

## విచ్చలవిడిగా చంచరిస్తున్న పశువులను గోసాలకు తరలింపు




గోకవరం ఆగస్టు 7 ప్రజా పాలన మండల కేంద్రమైన గోకవరం గ్రామంలోని సోమవారం విచ్చలవిడిగా సంచరించుచున్న పశువులను సుమారు 25 పట్టుకొని గ్రామపంచాయతీ బంధువులు దొడ్డి లో వెటర్నరీ డాక్టర్ వారి పర్యవేక్షణలో వాటికి ఆహార అందిస్తూ,, రైతులకు సమాచారాన్ని అందజేసి. పశువులకు ట్యాగ్ ఉన్న వాటికి యజమానులను గుర్తించి వారిని పంచాయతీ కబురు పెట్టి ఫైన్ తో వారికి అప్పగించడం జరుగుతుంది ..ట్యాగ్ లేని వాటికి గోసాలకు తరలించడం జరిగిందని సెక్రెటరీ టంకాల శ్రీనివాసరావు తెలిపారు.

## దాచేపల్లి మండలంలో యుటిఎఫ్ సభ్యత్వం నమోదు




దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ : దాచేపల్లి మండలంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం యూటీఫ్ అని కావున అందరూ యూటీఫ్ సంఘాన్ని బలపరచాలని కోరారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ కుమార్,కోశాధికారి వి.వెంకట్రావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.మస్తాన్ వలి,గుండా శ్రీనివాసరావు,పప్పుల రాజారావు నాగూల్ మీరా, కొండలరావు,వెంకటేశ్వరరావు లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని వివరించి.. అభివృద్ధిని చూపిస్తూ... గడప గడపకు హర్షిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, (ప్రజాపాలన న్యూస్):ప్రతి గడపలో సంక్షేమాన్ని వివరిస్తూ.. అభివృద్ధి పనులు గురించి వివరించడమే కాదు.. వారి బాధలు తెలుసుకుని బాధ్యత తీసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల పల్లె ప్రజలు విశేష ఆదరణ చూపిస్తున్నారు. రామచంద్రాపురం మండలం గణేశ్వరపురం గ్రామం, హరిజన వాడ, గిరిజన కాలనీ, కన్నికాపురం గ్రామాల్లో సోమవారం గడప గడపకు మీ హర్షిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు పూల వర్షం కురిపించి అడుగడుగునా హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించి స్థానిక సమస్యలు, వ్యక్తి గత సమస్యలను పంచుకున్నారు. జనం తన దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడి అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపించారు. దీంతో జనం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చి చెవిరెడ్డి కుటుంబం పట్ల తమ అభిమానాన్ని చాటారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల సానుకూలత వ్యక్తం కావడంతో అక్కడి పెద్దలు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకంటే ముందు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన హర్షిత్ రెడ్డి గడప గడపకు వెళ్లి తన అన్నయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జలాశయాలలో కాసుల ఆట

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకార శాఖ ప్రత్యేకంగా ఈ ప్రక్రియపై దృష్టి సారించి ప్రతి జిల్లాలోనూ రిజర్వాయర్లు, భారీ మధ్య తరహా నీటి ప్రాజెక్టుల్లోనూ పిల్లలను వదిలారు. రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లను వదిలే కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణంలో చేపట్టారు. అయితే కొంత మంది మాఫియాగా ఏర్పడి మత్స్యకారులుగా అవతారమెత్తి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మత్స్య సంపదను దోపిడీ చేస్తున్నారు.సాధారణ రోజుల్లోనూ మత్స్యకారుల నోట్లో మట్టికొట్టి వారిని దినసరి కూలీలుగా మార్చేస్తున్నారు. చేపల వేటలో వచ్చిన సంపదలో మత్స్యకారులకు పూర్తిస్థాయి వాటా ఇవ్వాల్సిందిపోయి వారికి రోజు కూలీ వంతున రూ. 500 నుండి రూ. వెయ్యి చెల్లించి సందప మొత్తాన్ని మాఫియానే దోచుకుంటుంది. నిషేధ సమయంలో అయితే పూర్తిగా వారే దోచుకుంటున్నారు. మత్స్యకారులతో సంబంధం లేకుండానే సొసైటీ సంఘాలు గుర్తింపు ఇచ్చిన మత్స్యకారులను పక్కనపెట్టి మాఫియా తమ సొంత మనుషులను రంగంలోకి దింపి చేపల వేటను చేపడుతుంది. ప్రధానంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతంతోపాటు గోదావరి అలాగే పెన్నా నదిపై నిర్మించిన సోమశిల, కండెలేరు వంటి జలాశయాల్లోనూ నిత్యం చేపల వేటను కొనసాగిస్తున్నారు. .

## లక్ష్మీపురం లో వదిలేసిన 216 జాతీయ రహదారి నిర్మాణం చేపట్టండి..



కృత్తివెన్ను : ఆగస్ట్ 07, ప్రజాపాలన: అపరిష్కతంగా వదిలివేసిన 216 జాతీయ రహదారిని తక్షణం నిర్మాణిక చర్యలుతీసుకొని ప్రజలు ఇబ్బదులు పడుతున్నారు అని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు స్పందన లో పిర్యాదు చేశారు. కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామం మీదుగా ఇటీవల 216 జాతీయ రహదారినిఅభివృద్ధి చేసి, కొత్తగా నిర్మాణం చేసియున్నారు. ఈ 216 జాతీయ రహదారి నిర్మాణం కొరకు లక్ష్మీపురంలాకు సెంటర్ వద్ద బైపాస్ బ్రిడ్జి నిర్మించియున్నారు. అంతకు పూర్వం 216 జాతీయ రహదారి లక్ష్మీపురంలాకు సెంటర్ మీదుగా వెళ్ళింది. లాకు సెంటర్ వద్ద 216 జాతీయ రహదారికి బ్రిడ్జి నిర్మించటం ద్వారఅంతకు ముందు లకు సెంటర్లోనుంచి సర్వీసులోనున్న రోడ్డును అధికారులు నిర్లక్ష్యం చేసినారు. ఈరోడ్డుపై ఆధారపడి, దాదాపు 100 కుటుంబాలు రాకపోకలు సాగిస్తుండడమే కాకుండా ఈ ప్రాంత రైతాంగానికి ఈ రోడ్డు ముఖ్యమైన రహదారి మార్గం. అంతేకాకుండ పచ్చిమ గోదావరి జిల్లాకు కూడ ఈ రోడ్డు ద్వారా అనుసంధానం కూడ ఉంది.సదరు రోడ్డును అభివృద్ధి పరచమని ఆరోండి అధికారులకు ఆర్జీ ఇచ్చియున్నాము. ఆర్అండ్ అధికారులు ఈరోడ్డు 216 జాతీయ రహదారి పరిధిలోకి వస్తుందని, మాకు సంబంధం లేదని ఒక లెటర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సదరు 216 జాతీయ రహదారి వారు ఈరోడ్డు పూర్తిగ నిర్లక్ష్యం చేయటం తో అధ్వాన్నంగా తయారై, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాము అని చెప్పగా వెంటనే తమ యొక్క సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రశంసలు!




పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి): వ్యవసాయ , ఉద్యానవన,ప్రకృతి వ్యవసాయ విభాగాలలో మంచి వ్యవసాయ పద్ధతులు పాటించి ప్రకృతి వ్యవసాయ విధానంలో పలు పంటలు పండిస్తున్నటువంటి వ్యవసాయ రైతులకు కలెక్టర్ శివ శంకర్ లోతేటి చేతుల మీదుగా ప్రశంసలు అందజేశారు. సోమవారం పల్నాడు జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో రైతుకు వందనం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ , ప్రకృతి వ్యవసాయ, ఉద్యానవన పంటలు సహజ విధానంలో పండించినటువంటి పలు రకాల ఆహార ఉత్పత్తులు, కూరగాయలను ప్రదర్శనగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలు పలు రకాల సేంద్రియ ఉత్పత్తులను అధికారులను ప్రజలను ఆకర్షించాయి. సత్తెనపల్లి, చిలకలూరిపేట, నియోజక వర్గాల్లో పలు గ్రామాల్లోని ఉత్తమ రైతులు రాజుపాలెంమండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందినచింతపల్లి ప్రను తి, మానుకొండ వారి పాలెం గ్రామానికి చెందిన టి. సుబ్బారెడ్డి, జి నాగభూషణ వేణుగోపాలరెడ్డి, ముప్పాల మండలానికి చెందిన లక్ష్మారెడ్డి, ప్రకృతి వ్యవసాయ విధానంలో వరి ,ప్రతి , మిరప పంటలతోపాటు పలు అంతర్ పంటల ద్వారా కషాయాలు వాడటం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి నాణ్యమైన మరియు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందిస్తున్న రైతులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమలుకుమారి మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ఆయా గ్రామాల్లో ఉద్యమంగా మారి రసాయన లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులు పలు రకాల పంటలను పండిస్తున్నారని , ప్రధాన పంట వేసే ముందు రైతులందరూ ప్రేమాను డ్రై సోయింగ్ విధానాన్ని పంట పొలంలో పాటించటం వలన ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు మరియు జీవవైద్యం పెరిగి పంట ఆరోగ్యంగా ఉండి రైతులకు అధిక దిగుబడి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్నీ, డిఆర్ఓ వినాయ కం,వివిధ జిల్లా శాఖ అధికారులు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## న్యాయస్థానం స్టే ఇవ్వడం సంతోషం: కరాలపాటి జాని



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ ..... పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి నగర పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసు పై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇవ్వటం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రారంభించిన భారత్ జూడో పాదయాత్ర తో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి వేధించాలనుకోవడం అరచేతిని అడ్డంపెట్టి సూర్యకాంతిని ఆపినట్లే... ఈరోజు తీర్పు చారిత్రిక తీర్పుని, దేశ సర్వోన్నత న్యాయస్థానం ధర్మాన్ని, న్యాయాన్ని, చట్టాన్ని, సత్యాన్ని కాపాడిందని, ఇది బిజెపికి, మోడీకి, చెంప దెబ్బ లాంటిదని, నిజం నిప్పులాంటిదని, సత్యమేవ జయతే అని! దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని కరాలపా టీ . జానీ జానీ అన్నారు బిజెపి మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ, వస్తుందని, చివరికి న్యాయ వ్యవస్థలను కూడా, భ్రష్టు పట్టిస్తూ, కొంతమంది న్యాయమూర్తులను, కాంగ్రెస్ నేతల మీద, ప్రతిపక్ష నేతల మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి వేధించాలని చూస్తుందని అన్నారు.గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ పరువు నష్టం కేసులో, సూరజ్ జిల్లా కోర్ట్ విధించిన, రెండు సంవత్సరాల జైలు శిక్ష పై ఈరోజు సుప్రీం కోర్టు స్టే ఇవ్వడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపా టి. జానీ వర్షం వ్యక్తం చేశారు.2018 కర్ణాటక ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ దేశాన్ని దోచుకున్న దొంగల ఇంటి పేర్లు అన్ని ఒకే రకంగా (మోడీ) లా ఉన్నాయని అనడాన్ని మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేక మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ కు చెందిన సూరత్ బిజెపి ఎమ్మెల్యే సూరజ్ జిల్లా కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేయడంతో ఆనాటి జిల్లా జడ్జి ఈ అక్రమ కేసు విషయంలో బిజెపికి అనుకూలంగా వివరించకపోవడంతో ఆ జిల్లా మార్చి బిజెపికి అనుకూలంగా ఉన్న జడ్జిని నిర్మించుకొని మార్చి 23వ తేదీన రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ ఆనాటి జిల్లా జడ్జి తీర్పు ఇవ్వడం జరిగింది. వెంటనే మరుసటి రోజు రాహుల్ గాంధీ పై ఎంపీ పదవికి అనర్హత వేటు వేస్తూ పార్లమెంటు సెక్రెటరీ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. జిల్లా జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ గుజరాత్ హైకోర్టు అప్పీల్ చేసిన కింది కోర్టు ఇచ్చిన తీర్పుతో ఏకీభవిస్తూ తీర్పునిచ్చిందని అన్నారు.

# ధ్వజారోహణంతో ప్రారంభమైన ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): సోమవారం పాకాల మండలం ఊట్లవారిపల్లి నందుగల ఆనందగిరి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నందు 75వ ఆడికృత్తిక మహొత్సవాలు సందర్భంగా ప్రారంభఘుట్టం ద్వజారోహనం కార్యక్రమంతో ఆడు కృత్తిక ఉత్సవాలను ఆలయ చైర్మన్ మహా సముద్రం పట్టాభిరెడ్డి ప్రారంభించారు . ఈ కార్యక్రమం ప్రారంభంతో సోమవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభించినట్లు ,ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించినట్లు,ప్రజలు, భక్తులు తమ ఇష్ట దైవాలను దర్శించి తమ మొక్కులు తీర్చు కోవాలని ఆలయ చైర్మన్ కోరారు.



## ప్రగడ కోటయ్య ఆశయాల సాధనకై కృషి చేస్తా: టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య



చీరాల, ఆగష్టు 07, ప్రజాపాలన : స్వర్గీయ ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయాల సాధన కై, అంకితభావంతో కృషి చేస్తానని, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా, చేనేతల సంక్షేమా నికి, వారి అభ్యున్నతికి, అహర్నిశలు కృషి చేసిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య విగ్రహానికి, టీడీపీ చీరాల ఇంచార్జ్ యం.యం. కొండయ్య, పరిశీలకులు నాతాని ఉమా మహేశ్వరరావు, టీడీపీ నేతలతో కలిసి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. చేనేతల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, నియోజక వర్గ అభివృద్ధికి, ప్రగడ కోటయ్య చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో సామూహిక సీమంత వేడుకలు




వేటపాలెం, ఆగష్టు 07, ప్రజాపాలన : పండంటి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే, ముర్రుపాలను తాగించాలని, ఏసిడిపిఓ సుచిత్ర తెలిపారు. వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో,తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా, రోటరీ కమ్యూనిటీ హాల్లో 32 మంది గర్భిణీలకు, ఘనంగా సామూహిక సీమంత వేడుకలు నిర్వహించారు.గర్భం ధరించిన మహిళ, క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకొని, పండంటి బిడ్డకు జన్మనివ్వాలని, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి పిలుపునిచ్చారు. బిడ్డ పెరుగుదల తల్లి గర్భం నుండే ప్రారంభం అవుతుంది కావున, ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా, సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,రోటరీ కార్యదర్శి ఏవి సురేష్, రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారామ్, పూర్వ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, కారంచేటి స్వర్ణలత, విమల, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలి: మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ హుమయున్ కబీర్

వేటపాలెం, ఆగష్టు 07, ప్రజాపాలన : క్రీడా స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రముఖ క్రీడాకారులు, మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు షేక్ హుమయున్ కబీర్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. వేటపాలెం మండలం కొత్తపేట పంచాయితీ పరిధిలోని, ప్రసాద్ నగరంలో జరిగిన కబడ్డీ పోటీలలో విజేతలకు, బహుమతులు అందజేసేందుకు, ముఖ్య అతిథిగా కబీర్ హాజరయ్యారు.మొదటి బహుమతిని విజయవాడకు చెందిన స్కై టీం సాధించగా, రెండవ బహుమతి ప్రసాద నగరం ఏ టీం, మూడో బహుమతి మున్నంవారిపాలెం, నాలుగవ బహుమతి ప్రసాద్నగరం బి టీం సాధించాయి. బెస్ట్ రైడర్స్గా పండు సువార్తిపురం, మోహన్ ప్రసాద్నగరం బహుమతులు అందుకున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న కబడ్డీ పోటీలకు, న్యాయ నిర్ణేతలుగా రఘునాధ బాబు, బాల గురవయ్య, శ్రీను, శివ సింహాద్రి వ్యవహ రించారు. విజేతలకు చీరాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమయున్ కబీర్ చేతులమీదుగా, బహుమతి ప్రధానం జరిగింది. ఈ సంద ర్భంగా నిర్వాహకులు ముఖ్యఅతిథి కబీర్ ను ఘనంగా సన్మానించారు. ప్రసాద్ నగర్ యూత్ ఆధ్వర్యంలో, జరిగిన టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు, ప్రైజ్ మనీతో పాటు, ఉచిత భోజన, వసతి సదుపాయాలను చాలా చక్కగా ఏర్పాటు చేశారు.



## బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "బి.పి.మండల్" కు ఘనంగా నివాళులు




గుంటూరు: ప్రజాపాలన ప్రతినిధి: బి.పి.మండల్ రిపోర్ట్ లు అమల లోకి వచ్చిన రోజు ఆగష్టు 7 గుర్తు గా నేడు బి.పి మండల్ గారి విగ్రహాం నకు బి.సి ఎంప్లాయిష్ ఫెడరేషన్ వారు ఘనంగా నివాళులు అర్పించారు. గోరంట్ల నందలి మండల్ సెంటర్ నందలి బి.పి మండల్ విగ్రహాం నకు పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ యం.వి.రమణయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యం.వి.ప్రసాద్,,రాష్ట్ర సలహా కమిటీ చైర్మన్ శ్రీ సాదం సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి కారి శ్రీ కట్టబోయిన నరసింహ రావు జిల్లా బి.సి.ఇ.ఎఫ్ నాయకులు శ్రీ తోట కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# హార్డ్ జూనియర్ మహిళా కాలేజ్ అండ్ హై స్కూల్ ఎదుట అక్రమ కట్టడాలు తొలగించాలి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 7 (ప్రజా పాలన ప్రతినిధి.): 130 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి హార్డ్ జూనియర్ మహిళా కాలేజ్ అండ్ హై స్కూల్ అవరణ ముందు అక్రమ కట్టడాలు తొలగించాలని లేకుంటే దీని పైన ఏ స్థాయి కైన మేము వెళ్తాము అని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి అన్నారు. సోమవారం అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి , నరసరావుపేట టౌన్ బాప్టిస్ట్ చర్చ్ సంఘస్తులు, రొంపిచర్ల మండలం పాస్టర్స్ ఫెలోషిప్ , నరసరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వినుకొండ రోడ్డు లోని కళాశాల ఎదురు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. విద్యార్థులు కాలేజ్ యాజమాన్యం మరియు క్రిస్టియన్ ప్రాపర్టీ కమిటీ వారు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ ఎన్నో వేల మందికి విద్యాబుద్ధులు నేర్పినటువంటి జిల్లాలో ఏకైక ఎయిడెడ్ మహిళా కాలేజ్ ఈ కాలేజ్ అని , ఈ రోజు అధ్వానంగా ఆ కాలేజీ ని కూడా కనపడకుండా అక్రమంగా కట్టడాలు నిర్మించి వచ్చే పోయే విద్యార్థులను



అసభ్యకరంగా వారితో ప్రవర్తిస్తూ అసంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరికట్టాలని కోరారు. అదేవిధంగా అక్రమ కట్టడాలను కూల్చివేయాలని గతంలో కూడా ధర్నా చేయడం జరిగింది. ఆరోజు పల్నాడు జిల్లా కలెక్టర్ కి , నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ఈ అక్రమ కట్టడాలను తీసివేయమని చెప్పడం జరిగింద ని తెలిపారు. అప్పుడు కొన్ని తీసివేయడం జరిగింది ఇంకా కొన్ని మొండికేస్తున్నారు వారిని కూడా తక్షణమే తొలగించాలని ఈరోజు రోడ్డుపైన విద్యార్థులతో కలిసి ధర్నా చేయడం జరిగింది ఈరోజు ధర్నా చేస్తున్న క్రమంలో దానికి ఎస్పీ నుంచి ఈ నెల ఆగస్ట్ తొమ్మిదో తారీఖున మకో సర్కులర్ వచ్చింది దీన్ని తొలగించాలని మాకు ఎస్పీ ఆర్డర్స్ ఇచ్చారు అని నరసరావుపేట 1టౌన్ మరియు 2టౌన్ ట్రాఫిక్ సిఐలు మాకు ఆ సర్కులర్ చూపించడం దాంతోపాటు వారు హామీ ఇవ్వడం కూడా జరిగింద ని తెలిపారు అదేవిధంగా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే దీనిపై స్పందించారు ఇది వెంటనే తీసేస్తామని నమ్మకం మాకు ఉంది దాని కారణంగా మేము వారి మీద గౌరవంతో వారి మీద నమ్మకంతో మేము ఈ ధర్నా కార్యక్రమాన్ని ముగించడం జరిగిందని అన్నారు. తొమ్మిదో తారీఖు గనక తీయకపోయిన, షాపులు మొత్తం కూల్చకపోతే మల్ల మేము కచ్చితంగా ధర్నాని కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కట్టడాలన్నీ కూడా తీసేసే వరకు ఎట్టి పరిస్థితుల్లో మేము దీనిని ఆపేది లేదని అన్నారు. ముఖ్యంగా ఈ రోజు ఈ కాలేజీ వల్ల 130 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఎన్నో వేల మంది వందల మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి విద్యార్థులు ఈ రోజు ఉన్నారు కొంతమంది ఐఏఎస్ ఐపీఎస్ లు గా ఐఎఫ్ఎస్ లగ రకరకాల హోదాల్లో కూడా ఈ కాలేజీ ద్వారా చదువుకొని రకరకాల స్థాయిలో ఎదిగినటువంటి విద్యార్థులు ఉన్నారు .దానిద్దేశించి భవిష్యత్తులో కూడా అలాంటి విద్యార్థుల ఎంతోమందికి పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఈ కాలేజీ భవిష్యత్తులో కూడా ఇంకా ఉన్నత స్థాయిలో ఈ కాలేజీ తీసుకురావాలి ఎంతోమంది పేద విద్యార్థులకు ఇది ఒక అండనివ్వాలి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. కాలేజీ ని డెవలప్ చేస్తూ ఇది మనందరి బాధ్యతగా భావించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కచ్చితంగా ఈ కాలేజ్ డెవలప్ కోసం మేమందరం కృషి చేస్తామని కాల్వ రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఫిభి మేడం , జంగాల సవినా, %ాజ,ాు% మోనిటరీ నెంబర్ మరియు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ప్రాపర్టీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల అశోక్, సువార్త కమిటీ చైర్మన్ మరియు ప్రాపర్టీ కమిటీ ప్రెసిడెంట్ జంగాల నవ బాబు, బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ పంగులూరు విజయకుమార్ , పమొడిపడు వేమలయ్య,నాని, చిలక నాగయ్య,దావల నాగేశ్వరరావు, మంద మార్క్, రొంపిచర్ల మండలం పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు అందరూ, గాజుల వర్తి డేవిడ్ (మాస్టర్), నూనె లింగయ్య, కుంద చిన్న(కుంద యోహాను), జంగాల నేహెమ్య, కాల్వ ఏసు పాదం, జంగా యేసు రత్నం, బొమ్ము విజయ్ం, కుంద స్వామినాథం,ఏసుబబు,తాళ్లూరి క్రిస్టఫర్, గంగవరపు ప్రసాద్, సత్తనపల్లి బాప్టిస్ట్ చర్చి ఫీల్డ్ గొల్లమూడి రవి (మాస్టర్ ), గొల్లపల్లి ఆనంద్,మరియు స్కూల్ విద్యార్థులు కాలేజీ విద్యార్థులు 100లాది గా పాల్గొన్నారు అదేవిధంగా మాకు సహకరించిన పోలీసు వారు కూడా కాల్వ రవి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన": జిల్లా ఎస్పీ పి. జాషువా ఐపీఎస్



మచిలీపట్నం టౌన్: ఆగస్ట్ 07, ప్రజాపాలన :ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులకు ఎల్లవేళలా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది.సుదూర ప్రాంతం నుండి అర్జీలు సమర్పించడానికి వచ్చే బాధితులను దృష్టిలో ఉంచుకొని అర్జీదారుల కొరకు స్వయంగా ఎస్పీ ద్వారా మధ్యాహ్నం భోజనం ఏర్పాటు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో తలపెట్టిన స్పందన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ పి. జాషువా నిర్వహించి ఫిర్యాదుదారులు వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు తమ చేయి అందించి నడిపించుకొని తీసుకు వచ్చారు. అదేవిధంగా సుదూర ప్రాంతం నుండి అర్జీలు సమర్పించడానికి వచ్చే బాధితులను దృష్టిలో ఉంచుకొని అర్జీదారుల కొరకు స్వయంగా ఎస్పీ ద్వారా మధ్యాహ్నం భోజనం ఏర్పాటు కూడా చేయడం జరిగింది..పోలీస్ కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య యొక్క పూర్వాపరాలను తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులను సత్వరంగా పరిష్కరించ వలసిందిగా తగు ఆదేశాలను జారీ చేసారు. వాటి యొక్క తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి 24 గంటల్లో పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టామని ఎస్పీ తెలియజేశారు

## 20 వేలు ఆర్థిక సహాయం అందించిన చాగంటి



నరసాపురం, ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం పంచాయితీ పరిధిలోని తెలగంశెట్టి వారి మెరక గ్రామానికి చెందిన తెలగంశెట్టి వెంకట రావు(బేబీరావు) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చాగంటి ఉమానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) బేబీ రావు కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# చేనేత కళా నైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వ సంపదను, పెంపొందించి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి: కలెక్టర్ పి.రాజాబాబు





మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 07, ప్రజాపాలన:చేనేత వస్త్రాలను ధరించి, మన నేతన్నల కళా నైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని అందరూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పిలుపు నిచ్చారు..సోమవారం 9 వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్. హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, నేతన్నలందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు ముందుగా తెలియజేసినట్లు చెప్పారు స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవం ప్రతి ఏటా ఇదే రోజున జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మంది నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో చేనేత పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా, ప్రభుత్వం మరియు వివిధ సంస్థలు చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా ఈ కళాకారుల జీవనోపాధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంటున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాల వైవిధ్యం అందాన్ని ప్రదర్శించడానికి దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనలు పలు వర్కుషాప్ లు నిర్వహించబడుతున్నాయన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సంప్రదాయ నేత పద్ధతులు, డిజైన్లను సంరక్షించడం .చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు,చేనేత ప్రతినిధులు చేసిన పలు సూచనలు, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని, మన జిల్లాలో ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా సమావేశమై వాటి పరిష్కారానికి చొరవ తీసుకొంటామని, మన జాతీయ వాదాన్ని, నేతన్నలకు చేయవలసిన సహాయ సహకారాలను గుర్తు చేసుకోవడానికి ఆ సందేశాన్ని, స్ఫూర్తిని మరొకమారు రగిలించడానికి ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం నాయకులు పోలవరంకు చెందిన శ్రీనివాస్, జంజనం కనకదుర్గ లు మాట్లాడుతూ,చేనేత రంగం అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలనీ, అందరూ చేనేత వస్త్రాలు ధరించి ప్రోత్సహించాలని తెలిపారు.ఈ సందర్భంగా చేనేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమము కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వములుచే అమలు చేయుచున్న పథకముల గురించి ఆయన నాకు కలెక్టర్ వివరించారు.చేనేత కార్మికులకు అవసరమగు నూలును నూలు సరఫరా పథకము క్రింద 15 శాతము సబ్సిడీతో మంజూరు చేయుచున్నదన్నారు.అనంతరం, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మల్లవోలు గ్రామానికి చెందిన పిచ్చుక కోట సుబ్రమణ్యం, ఐదుగుళ్లపల్లి గ్రామానికి చెందిన కోట సుబ్బయ్య, పెడనకు చెందిన గుమ్మడి దుర్గారావు, బూసం శ్యామలరావు, గుత్తికొండ సత్యనారాయణ, శ్యామల తదితర సీనియర్ వీవర్లను, చేనేత రంగానికి చెందిన నాయకులను జిల్లా కలెక్టర్ శాలువా తరహాలో ఉన్న మేలిరకపు చేనేత వస్త్రాన్ని వారికి కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. చేనేత వస్త్రాలు దరిస్తానని, అందరూ దరించేటట్లు కృషి చేస్తామని, వారసత్వ కళా రంగాన్ని కాపాడుతమని అందరితో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కే. అప్పారావు, భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ సూపరెండేంటి ఆఫ్ టెక్స్ టైల్స్, చేనేత సేవా కేంద్రం(విజయవాడ) అధికారి ఢిల్లి బాబు,జిల్లాలోని వివిధ చేనేత సహకారసంఘాల ప్రతినిధులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## లిపిపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక: కామ్రేడ్ గద్దర్ సంతాప సభ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు, కామ్రేడ్ గద్దర్ సంతాప సభ జరిగింది. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ తన కలాన్ని, గళాన్ని ఆట,పాటలను పీడిత ప్రజల విముక్తి కోసం వినియోగించి, ప్రజా గాయకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. గద్దర్ పోలీస్ నిర్బంధాలను, తుపాకీ తూటాలను ఎదుర్కొని అట, పాట లతో శత్రువు కు సవాల్ విసురుతూ అన్ని వర్గాల పీడిత ప్రజలను ప్రజా యుద్ధం లోకి సన్నద్ధం చేసి ప్రజా యుద్ధనౌకగా పేరొందారని కొనియాడారు. నిన్న (6.8.2023) హైదరాబాదు హాస్పిటల్ లో ఉంటుండగా గద్దర్ ని పరామర్శించినట్లుగా తెలిపారు. ఇంతలోనే ఆయన మరణ వార్త వినవలసి వచ్చిందన్నారు. ఆయన మరణం విప్లవోద్యమానికి తీరనిలోటన్నారు. గద్దర్ మరణానికి చింతిస్తూ" ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం తరపున సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. "నీ పాదం మీద పుట్టుమచ్చ నై వస్తున్న చెల్లెమ్మ " పాటకు ప్రభుత్వ నంది అవార్డ్ ను తిరస్కరించి ప్రజల గుండెల్లో గద్దర్ విప్లవ ప్రజా గాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ప్రజల పాటకు మరణం లేదని సమాజంలో వివక్ష, అణిచివేత, దోపిడి, పీడన లు ఉన్నంతవరకు గద్దర్ అన్న తన పాట ద్వారా పీడిత ప్రజల గొంతు అయి జీవించి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకుడు డి. సురేష్ , డాన్ శ్రీను సోమరాజు, మంగమ్మ, దేవి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాయకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం చేపట్టాలి

మచిలీపట్నం: ఆగస్ట్ 07, ప్రజాపాలనకృష్ణా జిల్లా కలెక్టర్ కు ప్రముఖ న్యాయవాది, బిజెపి మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, సోడిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ సాధన సమితి సభ్యులు, అభిమానులు సోమవారం కృష్ణా జిల్లా కలెక్టర్ ను స్పందన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని గత సంవత్సరన్నర కాలము నుండి మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థలం కేటాయించి, ఆ స్థలమునకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన మచిలీపట్నం నగర కార్పోరేషన్ అనుమతులు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది, భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, సోడిశెట్టి బాలాజీ జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రాన్ని మీడియా ప్రతినిధులకు చూపుతూ మీడియాతో మాట్లాడుతూ. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం కోసం మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్లో గల రెవెన్యూ కళ్యాణ మండపం ప్రక్కన రెండు ఎకరాలు స్థలం కేటాయిస్తూది 25-4-22 వ తేదీన ఉత్తర్వుల ను జారీ చేయడం జరిగిందని అన్నారు. ఆ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత మచిలీపట్నం నగర కార్పోరేషన్ అధికారులపై ఉందని, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ ను పలుమార్లు కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రాలు సమర్పించినను గత సంవత్సరం నర కాలం నుండి కాలయాపన చేయడాన్ని చూస్తే మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం చేసుకోవాలి అన్నారు.జాతీయ నాయకుని పేరు మీద స్మారక భవనం ఏర్పాటు చేస్తామంటూ యూనియన్ బ్యాంక్ వారు నలభై కోట్ల రూపాయలతో ముందుకు వస్తే అభివృద్ధిని



అడ్డుకుంటున్న అధికారులు, పాలకు లు ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.అభివృద్ధిని అడ్డుకుంటుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని తిరగబడతానికి సిద్ధంగా ఉన్నారని అధికారులను, పాలకులను హెచ్చరించారు.కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయని నగర కార్పోరేషన్ పాలకవర్గాన్ని 679(%ణ%) ప్రకారం రద్దు చేయచ్చని కూడా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా వివరించాము అన్నారు. మేమిచ్చిన రిప్రజెంటేషన్ పై ఈసారి జిల్లా కలెక్టర్ సరిగా స్పందించకపోతే న్యాయపోరాటం కూడా చేస్తామన్నారు. స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం కోసం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున స్వాతంత్ర సమరయోధుడిని అవమానిస్తున్న పాలకులకు, అధికారులకు బుద్ధి వచ్చేలా జిల్లా పరిషత్ సెంటర్ లోని స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహం వద్ద అందరినీ కలుపుకుంటూ నిరసన దీక్ష చేపడతాము అన్నారు.జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయని క్రింది స్థాయి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలందరికీ ఉపయోగపడే విధంగాస్వాతంత్ర సమరయోధుడి స్మారక భవనం ఏర్పాటు చేయకుండా పాలకులు అడ్డుతగులుతు , ప్రక్కనే వైసీపీ కార్యాలయాన్ని ఆగమేఘాల మీద పనులు చేయించడాని ప్రజలందరూ గమనిస్తున్నారని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని పాలకులు గ్రహించి స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం పనులను ప్రారంభించే విధంగా పాలకులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య అభిమానులు, వేమూరి రామకృష్ణా రావు, ఏ ఆర్ కె మూర్తి, పంతం వెంకట గజేంద్ర రావు, పి.వి. ఫణి కుమార్, అక్కు మహంతి రాజా, ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి, నాగలింగం అయోధ్య రామ చంద్రరావు, వైవిఆర్ పాండురంగా రావు, పెదసింగు శ్రీనివాసరావు, ఓరుగంటి చలం, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుపాలెం గ్రామంలో ఘనంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు



రాజుపాలెం– ప్రజాపాలన ప్రతినిధి: అనుపాలెం గ్రామంలో ఘనంగా పంచడం జరిగింది, ముఖ్యఅతిథిగా, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తోట లక్ష్మీనారాయణ గారు చేతుల మీదుగా పంచడం జరిగినది,ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలకుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమాసౌకర్యాన్ని కల్పించారాని అన్నారు.అలాగే మనం 500 రూపాయలు కడితే,పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ కార్యకర్తల కోసం, తన కష్టపడ్డ సొంత సొమ్మును 2000 రూపాయలు, కలిపి, తన సొంత డబ్బును ఇన్సూరెన్స్ గా కట్టి, జనసేన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన ఒక పవన్ కళ్యాణ్ గారిని, చెప్పడం జరిగినది,కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమాసౌకర్యాన్ని కల్పించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, క్రియాశీలక,రాజుపాలెం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి,పరిమి శీను,అనుపాలెం ఉపాధ్యక్షులు,అయినవోలు కోటి,అయినవోలు కొండ,నాయకులు, వీర్ల బ్రహ్మేశ్వరరావు, వీర్ల సతీష్, పసుపులేటి బాల, జన సైనికులు బాజీ, రమేష్, శివ మణికంత, పాల్గొన్నారు .

## మాచర్ల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా నాదెండ్ల మరియదాస్ మాదిగ ఎన్నిక



పల్నాడు జిల్లా .మాచర్ల .ఆగస్టు 7 (ప్రజా పాలన ప్రతినిధి.): మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా పల్నాడు జిల్లా కన్వీనర్ పేరు పోగు రామయ్య మాదిగ అధ్యక్షతన మాచర్ల నియోజకవర్గ కన్వీనర్ గా నాదెండ్ల మరియ దాసు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తో పాటు అలాగే దుర్గి మండల కన్వీనర్ గా పేరు పోగు సాగర్ మాదిగ. మండల కో కన్వీనర్ గా మిర్యాల భాస్కర్ మాదిగను. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోకన్వీనర్లు లిఏటుకూరి విజయకుమార్ మాదిగ. డొక్కా జర్జి మాదిగ. పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. గుంటూరు జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్ మాదిగలి. లిపత్తిపాడు నియోజకవర్గ సీనియర్ నాయకుల శేఖర్ మాదిగలిశ్రీను మాదిగ లిపాల్గొన్నారు.. జిల్లా కన్వీనర్ పేరుపోగు రామయ్య మాదిగ మాట్లాడుతూ....... రానున్న రాజుల్లో బ్రమ్మయ్య మాదిగ గారి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ నాయకులు అక్కడ కేంద్ర ప్రభుత్వ నాయకులు వర్గీకరణను కచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాలి దానితో పాటు మాదిగల సమగ్ర అభివృద్ధి మరియు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్న వారు

## మున్నలూరు పంపింగ్ స్కీం మోటార్లు ఆన్ చేసి నీటి ని విడుదల చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావు



కంచికచర్ల ఆగస్ట్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని మున్నలూరు గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీం విద్యుత్ మోటార్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ఆన్ చేసి పంట పొలాలకు సాగునీటిని విడుదల చే శారుఅనంతరం గ్రామ రైతులతో ఎమ్మెల్యే పలు విష యాలపై కొద్దిసేపు ముచ్చటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి పంపిం గ్ స్కీం ద్వారా మున్నలూరు, మొగులూరు, కునికిన పాడు గ్రామాల పరిధిలో గల సుమారు 700 ఎకరాల కు సాగునీరు అందుతుందని చెప్పారు. రైతులు సక్ర మంగా నీటి వాటాను వినియోగించుకొని పంటలను కాపాడుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృ ష్టికి తీసుకువస్తే పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. రై తుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై య స్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పలు సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలుచేస్తుం ద ని గుర్తు చేశారు. రైతుకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేం దుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుంద న్నారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులంతా సం తోషంగా ఉన్నారని, గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు రైతులకు మేలైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలోస్థానికప్రజాప్రతినిధులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఆదర్శ ప్రాయుడు కీ.శే.ధూళిపాళ సత్యనారాయణ మూర్తి...



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 7( ప్రజా పాలన ప్రతినిధి) అందరి మేలు కోరేవాడు, పరోపకారమే పరమావధిగా జీవిస్తూ...ఎందరో మహానుభావులు అందరికీ వందనములు– అన్నట్లుగా– ఎంతోమంది బంధుజనం ఎందరెందరో స్నేహగణం అనేక మంది ఆత్మీయులు కలగలిపిన స్ఫూర్తి కెరటం ధూళిపాళ సత్యనారాయణ మూర్తి అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.ఆ స్ఫూర్తికి నిలువెత్తు సాక్ష్యం ఆయనే. కృషితో నాస్తి దుర్భిక్షం అనే సూక్తి కి నిదర్శనంగా నిజాయితీతో పని చేస్తే ఏదైనా సాధించవచ్చనే లక్ష్యంగా చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించి కేవలం కుటుంబ సభ్యులను భాగస్వాము లుగా చేసి, ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించి వృద్ధి సాధించడంలో ఎందరికో ఆదర్శంగా నిలిచారు. చిన్న పెద్ద అందరిని ఆప్యాయతో పలకరించే శ్రీ ధూళిపాళ సత్యనారాయణ మూర్తి గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయం. ఆయన నేపథ్యాన్ని పరికించి చూస్తే ఎంతో సామాన్య జీవితం కానీ ఆయన వ్యక్తిత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ధూళిపాళ సత్యనారాయణ మూర్తి స్వగ్రామం చిలకలూరిపేట మండలం పసుమర్తి గ్రామం వెంకట శేషాచలం వరలక్ష్మి దంపతులకు అక్టోబర్ 18, 1944 సంవత్సరంలో జన్మించారు. పసుమర్తి, చిలకలూరిపేట ,తెనాలిలో కొనసాగించారు. తెనాలిలో ఐటిఐ నందు ఫిట్టర్ పూర్తి చేశారు 1963 లో పసుమర్తి గ్రామానికి చెందిన జంధ్యాల వెంకటేశ్వర్లు అన్నపూర్ణమ్మల కుమార్తె అయిన సుబ్బమ్మను వివాహమాడారు. అనంతరం ఆయనకు 1965లో నాగార్జునసాగర్ పి డబ్ల్యు డి వర్క్ షాప్ నందు ఫిట్టర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉద్యోగ సంఘాల నాయకుడిగా ప్రధాన కార్యదర్శిగా జీవితకాలం పాటు ఉద్యోగుల సమస్యలపై పోరాడారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతగా తన దగ్గరికి వచ్చే మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ వారి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వెన్నంటే నిలిచేవారు. ఆయనకున్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు సత్సంబంధాలతో ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కారానికి కృషి చేసేవారు అలాంటి సమస్యలనైనా పరిష్కరించడంలో దిట్టా అనే పేరు సంపాదించారు. ఆయన నల్లపాటి వారి కుటుంబంతో కాసు కుటుంబంతో కోడెల కుటుంబంతో ఆత్మీయంగా వెలిగేవారు. ఎస్ వి ఆర్ తో స్నేహ బంధం కొనసాగించారు. ఆయన 2001 మే 31వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఉద్యోగ బాధ్యతల నుంచి విరమిం చుకున్నారు. అనంతరం రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నందు జనరల్ సెక్రెటరీగా సహచర ఉద్యోగులకు తెలిసినవారికి చివరి క్షణం వరకు అండగా నిలిచారు. ఆయనకు నలుగురు సంతానం వారిలో ఇద్దరు ఆడపిల్లలు కుమారులు వెంకట శేషచలం శర్మ బాల కాశి విశ్వనాథ్ శర్మ, కుమార్తెలు వెంకటసుబ్బలక్ష్మి, జ్ఞాన ప్రసూన. అందరికీ కూడా ఉన్నతమైన కుటుంబాల నుంచి వివాహాలు చేసి బంధుత్వాన్ని ఏర్పరచుకున్నారు. కుటుంబం అంటే తానొక్కడే కాదని, కుటుంబ విలువలు పెంచుతూ, పిల్లల అభివృద్ధిలో కుమారులతోపాటు అల్లుళ్లను కూడా భాగస్వామ్యులను చేసి నావకు చుక్క నీలా మీరు చూపిన స్ఫూర్తి ఎందరికో ఆదర్శం . ధూళిపాళ సత్యనారాయణ మూర్తి కి ఆరోగ్యం భారమైన అలుపెరగని ధైర్యంతో రమా సహిత సత్యనారాయణమూర్తి వై ధూళిపాళ వంశోద్ధారకుడువై నలుగురు పిల్లల అభివృద్ధికి మార్గదర్శిగా నిలిచారు. వ్యాపార దక్షతతో కుటుంబ వృద్ధి కి కారకులైన మీ స్ఫూర్తి శిరోధార్యం, ఇది సత్యం. శ్రీ ధూళిపాళ సత్యనారాయణ మూర్తి 2022 ఆగస్టు 17 న తుది శ్వాస విడిచారు ఆయన ప్రథమ వర్ధంతి ది 7 ఆగస్టు 2023 సోమవారం రోజున ఆయన అమృత హస్తాలతో స్థాపించిన మాధవ సత్యనారాయణ పాలిమర్స్ ఇండస్ట్రీ ఆవరణలో కాంస్య విగ్రహం ను కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. దీని ప్రారంభోత్సవ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పూనురి కోటిరెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ కొత్తూరు కిషోర్ బాబు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## క్రైస్తవ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనకు నిరసనగా శాంతి ర్యాలీ




నందిగామ ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కొంతకాలంగా మణిపూర్ రాష్ట్రం మత ఆలజడుల తో విలయతాండవం చేస్తున్నది అనేక క్రైస్తవ ముస్లిం ప్రజలపై కొన్ని మతోన్మాద శక్తులు పురిగొల్పి మారణ కాండకు దారితీసాయి ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ని రసనలు వెల్లువెత్తాయి అదే క్రమంలో పట్టణంలో ము స్లిం క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మణిపూర్ లో జ రిగిన హింసకు వ్యతిరేకంగా శాంతి ర్యాలీని ఏర్పాటు చేశారు ఈ శాంతి ర్యాలీలో భాగంగా గాంధీ సెంటర్ నుంచి మొదలుకొని పట్టణంలోని భారత దేశ జెండా లను చేత భూమి కె.వి.ఆర్ కాలేజీ వరకు మరియు మెయిన్ బజార్ లో శాంతియుత నిరసనని ప్రదర్శిం చారు దేశంలో కొన్ని మతపరమైన శక్తులు ప్రజలమ ధ్య ద్వేష భావాన్ని రగిలించి, మైనారిటీలపై దాడులు ప్రోత్సాహించి, అల్లర్లు సృష్టించి మతసామరస్యం దె బ్బ తీసి తద్వారా అధికారాన్ని స్థిరపరచుకోవడానికి చూస్తున్న నేపథ్యంలో మణిపూర్ లోనే కాక దేశం లో ని అనేక ప్రాంతాల్లో ఇటువంటి విధ్వంసక చర్యలకు తెరలేపి ప్రజలమధ్య విభజన తీసుకురావాలని చూ స్తున్నాయని వక్తలు హెచ్చరించారు.కొన్ని ప్రభుత్వా లు శక్తులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి అరాచక శక్తు లతో అంటకాగుతున్నాయనీ, మణిపూర్ లో కుకీల ను ఆదివాసీలను నిర్మూలించి వారి ప్రాంతాన్ని కార్పో రేట్ మిత్రులకు కట్టబెట్టే కుట్ర దాగున్నదనీ, మణిపూర్ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత, వైఫల్యం ఉన్నాయని ఈ పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్య త కూడ వారిదేనని, బాధితులను అన్నిరకాలుగా ఆ దుకోవాలని ప్రధాన వక్త బహుజన్ సమాజ్ పార్టీ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజ్ డిమాం డ్ చేసారు.ఈకార్యక్రమంలో ,పెద్ద మసీదు ముతావల్లీ షేక్ ఖాజా, రజామసీదు ముతవల్లీ ఖలీల్ అహ్మద్ రిజ్వీ,యం.యన్ .ఏ. యస్. యన్. సీ. అధ్యక్షులు మున్నాభాయిసిపియం నాయకులు సైదులు, జాషు వా ఫౌండేషన్ అధ్యక్షులు కోట రవీంద్ర నాథ్ , విశ్రాంత డి. ఆర్.కోట దేవదాసుపరసా ప్రసాద రావు,క్రైస్తవ సంఘాల నాయకులు సూరాపల్లి జయరాజు,రేగండ్ల సోయన్ రాజా బల్లా శ్రీనివాస రావు , కన్వీనర్లుగా వ్వ హరిచగాపాస్టర్ జాషువా, తంగిరాల శేఖర్ బాబుజిడి యంయం ఇంజినీరింగ్ కళాశాల అధినేత ప్రసాద రా వు పత్తిపాటి విజయకుమార్ సియస్ఐ నందిగామ పాస్టర్ చంద్ర కుమార్, నందిగామ నియోజకవ ర్గం లోని వివిధ చర్చీల సంఘ కాపరులు సంఘ పెద్దలు వేలాదిగా పాల్గొన్నారు.సభకు స్నేహ క్లబ్ జిల్లా గవ ర్నర్ కె.జడ్.యస్.కుమార్ అధ్యక్షత వహించారు.

## ఈ నెల 9న గుంటూరులో ఓబీసీల మహాధర్నాను జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 7.( ప్రజా పాలన ప్రతినిధి): కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన గుంటూరులోనీ కలెక్టరేట్ వద్ద ఓబీసీల మహాధర్నా ను చేపడుతున్నట్లు ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ వెల్లడించారు. సోమవారం నరసరావుపేట విచ్చేసిన వరప్రసాద్ యాదవ్ బీసీ కుల సంఘాల నేతలతో సమావేశమయ్యారు. అనంతరం అంగిరేకుల విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ 52 శాతం జనాభా కలిగిన ఓబీసీల సంక్షేమ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితమైన వైఖరినీ విడనాడాలన్నారు. భారతదేశంలో జంతువులకి సైతం ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఉందని కానీ ఈ దేశంలో మెజారిటీ ప్రజల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు.మండల్ కమిషన్ , నాచియప్పన్ పార్లమెంటరీ కమిటీ ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనికి తగిన రూపంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ని గొప్పలు చెప్పుకుంటున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓబీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ ఓబీసీల రక్షణకి, సంక్షేమానికి బీసీల వికాసానికి చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై ప్రధాన నరేంద్ర మోడీ ప్రధాన ప్రకటన చేయాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని ఓబీసీ విద్యార్థులకు వర్తింపజేయాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. చట్టసభలో ఓబీసీ రిజర్వేషన్ల కల్పనపై పార్లమెంటరీ సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీకి వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల తొమ్మిదో తేదీన గుంటూరులో జరిగే ఓబీసీల మహా ధర్నాకి బీసీ కులాల ప్రజాప్రతినిధులు వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, మరియు పల్నాడు జిల్లా ప్రతినిధులు దేవళ్ళ వెంకటేశ్వరరావు, బత్తుల వెంకటేష్, బొందిలి శ్రీనివాస్ సింగ్, షేక్ అలీ, మనోజ్ కుమార్, ఎస్కే. బాజీ, ఎన్. సంతోష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడు దేవరశెట్టి వీరభద్రంను సన్మానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి సోమ వారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మం డలపరిధిలో,షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు దేవరశెట్టి వీరభద్రంని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయ స్సార్ నేతన్న నేస్తం ద్వారా రాష్ట్రంలోని చేనేత కార్మి కులకు అండగా ఉన్నారని అన్నారు.అర్హులై ఉండి సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడా దికి రూ.24,000 వేల రూపాయలు అందిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్,పట్టణ చేనేత విభాగం అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి,అల్లి రవి చందు,ముసిని శివ, రెబ్బ నర సింహారావు,పిల్లలమర్రి లక్ష్మీనారాయణ, ఋషి కుమా ర్,రాజేశ్వరి తదితరు నాయకులు పాల్గొన్నారు.

## 5వరోజు కొనసాగిన రాజన్న ఉచిత భోజనం కార్యక్రమం

జగ్గయ్యపేట ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి:దివం గత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, నియోజక వర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ని యోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిరంతరం జరిగే విధంగా



ఏర్పాటు చేసిన రా జన్న ఉచిత భోజన కార్యక్రమం సోమవారం ఐదో రో జు కొనసాగింది.గంద్రాయికి చెందిన గణితి మనోజ్ కుమార్ మేనకోడలు పుట్టిన రోజు సందర్భంగా క్యాం టీనులోఅన్నప్రసాదాన్ని ఏర్పాటుచేశారు.నియోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారస్తులు,వివిధ వృత్తు లకు చెందినవారు పట్టణానికి చెందిన నిరుపేదలు ,అ నాథ వృద్ధులు, నిరాశ్రయులు 800 మందికి రాజన్న ఉచిత భోజనం అందించారు.

## మహాశక్తి.. మహిళలకు వరం

### నరసరావుపేట తెలుగు మహిళలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 7 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోలోని మహాశక్తి పథకంతో మహిళలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని తెలుగు మహిళలు పేర్కొన్నారు.రొంపిచర్ల మండల కేంద్రంలో కార్యక్రమం చేపట్టారు.ఇంటింటికీ వెళ్లి మహశక్తి పథకంలోని అంశాలతో మహిళలకు చేకూరే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళల అభ్యున్నతికి ఆస్కారం ఉంటుందన్నారు.దాదాపు 20 ఏళ్ల క్రితమే డ్వాక్రా మహిళలకు ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ తెలుగు మహిళలు మరియు రొంపిచర్ల మండలం నాయకులు మహిళలు పాల్గొన్నారు



# విజయ్ "ఖుషీ" ట్రైలర్ కి డేట్ ఫిక్స్!




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, స్టార్ హీరోయిన్ సమంత లేడీ లీడ్ రోల్ లో నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఖుషీ. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. హృదయం ఫేం హేషం అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి, పాటలకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కి సంబందించిన ట్రైలర్ పై మేకర్స్ తాజాగా ఒక అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రం ట్రైలర్ ను ఆగస్ట్ 9 వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఇదే విషయాన్ని వెల్లడించడానికి ఒక కొత్త పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్. ఈ పోస్టర్ విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# అందుకే తమన్నా రాలేదట !



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా కథానాయికగా రాబోతున్న సినిమా భోళా శంకర్. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిన్న విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హీరోయిన్ తమన్నా మాత్రం హాజరు కాలేదు. దాంతో మెగా ఫ్యాన్స్ 'మా బాస్ సినిమా ఫంక్షన్ కి ఎందుకు రాలేదు ?' అంటూ తమన్నాకి ట్వీట్స్ చేస్తున్నారు. అయితే, తమన్నా భోళా శంకర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రాకపోవడానికి ఓ కారణం ఉందట. ఆమె నిన్న ముంబై లో మరో ఈవెంట్ కి హాజరు అయింది. ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ ఫ్లోరియన్ హురెల్ ముంబయిలో మొట్టమొదటి సారిగా సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తమన్నా ముఖ్య అతిథిగా హాజరు అయింది. అందుకే భోళా శంకర్ ఈవెంట్ కి తమన్నా రాలేకపోయింది అని తెలుస్తోంది. ఈవెంట్ కి రాకపోయినా.. ప్రమోషన్స్ లో మాత్రం యాక్టివ్ గా పాల్గొంటుందట.

# బింబిసార 2 గొడవ.. ఈసారి మరింత క్లారిటీ..!



నందమూరి హీరో కళ్యాణ్ రామ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ గా నిలిచినటువంటి చిత్రం బింబిసార. ఈ సినిమాతో అతను ఊహించని స్థాయిలో అయితే క్రేజ్ అందుకున్నాడు. ఇక ఆ సినిమాకు సీక్వెల్ కూడా వస్తుంది అని ఆ మధ్య క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక దర్శకుడు వశిష్ట కూడా సీక్వెల్ చేయాలని అనుకున్నాడు. కానీ అతను తన తదుపరి ప్రాజెక్టును మెగాస్టార్ తో అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అనే ఆలోచనతో ఉన్నాడు. ఇక కళ్యాణ్ రామ్ ఐతే ఎట్టి పరిస్థితుల్లోనూ సీక్వెల్ ను వీలైనంత త్వరగా తీసుకురావాలని అనుకున్నాడు. ఎందుకంటే జి సంస్థ వీరికి ఏకంగా 100 కోట్ల ఆఫర్ ఇచ్చింది. మొత్తం సినిమా థియేట్రికల్, డిజిటల్ హక్కులను కూడా ఆ రేటుకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పడంతో కళ్యాణ్ రామ్ వెంటనే మొదలు పెట్టాలని అనుకున్నాడు. కానీ ఈ లోపు దర్శకుడు వశిష్ట మెగాస్టార్ తో సినిమా చేసేందుకు చర్చలు మొదలుపెట్టాడు. దీంతో వారిద్దరికీ మధ్యలో విభేదాలు వచ్చినట్లు అయితే టాక్ వచ్చింది. అయితే బింబిసార సినిమా విడుదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దర్శకుడు సోషల్ మీడియాలో ఒక స్పెషల్ పోస్ట్ చేశాడు. అందులో హీరో కళ్యాణ్ రామ్ పేరుతో పాటు సినిమాకు వర్క్ చేసిన అందరి పేర్లను మెన్షన్ చేసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అయితే హీరో కళ్యాణ్ రామ్ మాత్రం సినిమా గురించి ప్రస్తావించలేదు. అంతేకాకుండా దర్శకుడు చేసిన పోస్ట్ పై కూడా అతను రియాక్ట్ కాలేదు. దీంతో వీరి మధ్యలో విభేదాలు తగ్గలేదు అని మరింత అనుమానాలను కలిగిస్తోంది. ఇక బింబిసార సెకండ్ ప్రాజెక్టును రొమాంటిక్ సినిమా దర్శకుడు అనిల్ పుదురి డైరెక్ట్ చేసే అవకాశం ఉందట. ఈ దర్శకుడు ఇంతకుముందు బింబిసార సినిమాకు విఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ గా కూడా వర్క్ చేశాడు. కాబట్టి అతనిపై కళ్యాణ్ రామ్ కాస్త కాన్ఫిడెంట్ గానే ఉన్నట్లు తెలుస్తోంది. జీ ఇచ్చిన ఆఫర్ తో సినిమాను ఒక 60 కోట్ల లోపు ఫినిష్ చేసి మిగతా 40 కోట్ల ప్రాఫిట్ ను అందుకోవాలని కళ్యాణ్ రామ్ అనుకున్నట్లు అయితే టాక్ వినిపించింది. ఇక వశిష్ట కళ్యాణ్ రామ్ ఆర్ట్స్ లో అయితే మరో సినిమా తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే బింబిసార టైం లోనే అతను ఈ సంస్థలోనే మరొక సినిమా చేయాలి అనే ఒప్పందాన్నికి సంతకం చేశారు. ఇక ఇప్పుడు చిరంజీవి సినిమా మొదలుపెట్టాలి అంటే తప్పనిసరిగా ఒప్పంద విషయంలో ఏదో ఒకటి తేల్చుకోవాల్సిన అవసరమైతే ఉంది.

# భయపెట్టడానికి రెడీ అవుతున్న అనన్య నాగళ్ల..!



అనన్య నాగళ్ల మన తెలుగు అందం. హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. చూడటానికి అందంగా ఉంటుంది, ఎక్స్ పోజింగ్ చేయడంలోనూ పెద్దగా వెనకాడదు. అయినా అనన్యకు అనుకున్నంత గుర్తింపు రాలేదనే చెప్పాలి. ఇప్పటి వరకు ఆమె మల్లేశం, వకీల్ సాబ్ వంటి సినిమాలో నటించింది. వకీల్ సాబ్ తో ఆమెకు కాస్త గుర్తింపు దక్కింది. ఆ తర్వాత మళ్లీ పెళ్లి అనే సినిమాలో ఓ చిన్న పాత్రలో మెరిసింది. మధ్యలో కొన్ని సినిమాలు చేసింది కానీ, పెద్దగా క్లిక్ అవ్వలేదు. అయితే, ఈసారి ప్రేక్షకులను భయపెట్టాలని డిసైడ్ అయ్యింది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తంత్ర. హర్రర్ థ్రిల్లర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీలో సీనియర్ హీరో దివంగత శ్రీహరి తమ్ముడి కుమారుడు ధనుష్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. వీరితో పాటు, మర్యాద రామన్న ఫేమ్ హీరోయిన్ సలోనీ ఈ మూవీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు కాగా, తాజాగా ఈ మూవీ పోస్టర్ విడుదల చేశారు. పోస్టర్ చూస్తూనే, ఇదేదో హర్రర్ మూవీ అనే విషయం అర్థమౌతోంది. అనన్య ముఖాన్ని ఎవరో చేతులతో పట్టుకున్నట్లుగా ఉంది ఆ పోస్టర్. చూడగానే భయం కలుగుతోంది? ఇంతకీ ఆ చేతులు ఎవరివి? ఈ మూవీ టీమ్ ఎలా భయపెట్టనుందో తెలియాలంటే, విడుదలయ్యే వరకు ఆగాల్సిందే. హీటెక్కించే కోల్డ్ చాలెంజ్లు తంత్ర శాస్త్రానికి చెందిన విస్తు గొలిపే రహస్యాలను ఈ మూవీ ద్వారా ప్రేక్షకులకు తెలియజేయనున్నారట. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్, వి ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా తో శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది కంప్లీట్ గా ఉమెన్ సెంట్రిక్ మూవీ అని తెలుస్తోంది. మరి, ఈ మూవీ అనన్య కెరీర్ కి ఎంత వరకు ఉపయోగపడుతుందో తెలియాలంటే, కొంతకాలం ఎదురు చూడాల్సిందే. ఇక, ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే మూవీ టీమ్ టీజర్, ట్రైలర్ లతో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రామ్ "స్కంద" ఫస్ట్ సింగిల్ కి సూపర్ రెస్పాన్స్!




రామ్ పోతినేని హీరోగా, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం ను సెప్టెంబర్ 15, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ రిలీజైన సంగతి అందరికీ తెలిసిందే.శ్రీ లీల, రామ్ ల మాస్ డాన్స్ సాంగ్ కి హైలైట్ గా ఉంది. ఈ పాట ఇప్పటి వరకూ 15 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. రామ్, బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందుతున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'లగాన్' కంటే డబుల్ సాధించిన మాట వాస్తవం




ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో లగాన్ చాలా ప్రత్యేకమైన సినిమా అనడంలో సందేహం లేదు. ఆస్కార్ వరకు వెళ్లిన సినిమా అవ్వడంతో పాటు ప్రతి ఇండియన్ ని కూడా భావోద్వేగంతో కట్టిపడేసే సినిమా అనడంలో సందేహం లేదు. అలాంటి సినిమా కమర్షియల్ గా అప్పట్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే లగాన్ విడుదల అయిన రోజే విడుదల అయిన సన్నీ డియోల్ చిత్రం గదర్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా లగాన్ సాధించిన వసూళ్లతో పోల్చితే రెండు మూడు రెట్లు ఎక్కువ వసూళ్లు నమోదు చేసింది అనేది బాక్సాఫీస్ వర్గాల టాక్. తాజాగా సన్నీ డియోల్ కూడా స్వయంగా ఆ వ్యాఖ్యలు చేశాడు. లగాన్ కంటే తన గదర్ సినిమా రెండు మూడు రెట్ల వసూళ్లు ఎక్కువగా నమోదు చేసిందని పేర్కొన్నాడు. అంతే కాకుండా అప్పట్లో గదర్ సినిమా వ్యాపారం రికార్డు స్థాయి అన్నట్లుగా ఆయన పేర్కొన్నాడు. తాజాగా ఆయన నటించిన గదర్ 2 సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో సన్నీ సదరు వ్యాఖ్యలు చేశాడు. సన్నీ డియోల్ గదర్ సినిమాను అప్పట్లో లగాన్ సినిమాకు పోటీగా అంటే ఆమీర్ ఖాన్ కు పోటీగా విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు గదర్ 2 సినిమాను బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన ఓమై గాడ్ 2 సినిమాకు పోటీగా రిలీజ్ చేసేందుకు సిద్ధం అయ్యారు. అప్పట్లో ఎలా అయితే అమీర్ ఖాన్ సినిమాపై గదర్ సినిమా పై చేయి సాధించిందో ఇప్పుడు అలాగే ఓమై గాడ్ 2 సినిమాపై గదర్ 2 సినిమా పై చేయి సాధిస్తుందనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.